కిరాణా ఎన్. ఎన్. పేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
ఆకలిని మందగించు, పుష్టిని కలుగజేయు, పిల్లలకు నీరసాలు నివారించుటకు, స్వప్నస్రావ, మధుమేహ వ్యాధులకు చక్కని టానిక్. నరముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వృద్ధాప్య రోగములకు బాగా పనిచేస్తుంది.
కిరాణా
ఎన్.ఎన్.పేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిట్ పూర్ రోడ్, కలకత్తా-1.

ఆంధ్రపత్రిక

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS & BANGALORE
బరిన్ సిరాలు పాత ఒక కలములకు చాల మంచివి.
బరిన్ కెమికల్ లాబరేటరీస్, మద్రాసు-4, బెంగళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 127 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 6-8-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

పశ్చిమాసియాలో విదేశీ వలంటీర్లు ప్రవేశిస్తే యుద్ధం వచ్చినట్లే

లక్నోలో మరో 23 గురు విద్యార్థుల అరెస్టు

రాష్ట్రమంతటా విద్యార్థుల అసమ్మతి ప్రదర్శనలు; హర్తాళ్

లక్నో, ఆగస్టు 4: మొన్న ఈ నగరంలో విద్యార్థి సమూహంపై పోలీసు కాల్పులకు నిరసనగా ఇవాళ రాష్ట్రమంతటా విద్యార్థులు హర్తాళ్, అసమ్మతి ప్రదర్శనలు జరిపారు. అన్నిచోట్ల ఇవి ప్రశాంతంగానే జరిగాయి కాని ఈ నగరంలోనూ, కాశీలోను మాత్రం కొంత గొడవ అయింది.

144 వ సెక్షన్ ప్రకారం జారీ అయిన నిషేధాజ్ఞను ఉల్లంఘించి ఊరేగింపు జరిపినందుకు ఈ నగరంలో ఇవాళ మళ్ళీ 23 గురు విద్యార్థులను అరెస్టు జేశారు.

నిన్న అరెస్టయిన విద్యార్థులు 85 మంది.

నగరంలోని విద్యా సంస్థలన్నింటినీ ఇవాళటినుంచి, వారం రోజులపాటు మూసి వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీ చేసింది.

ఉదయం, అధికారుల అనుమతితో విద్యార్థులు బయలుదేరి తీసిన ఊరేగింపు శాంతంగానే ముగిసింది. కాని ఆ తరువాత కొంతమంది విద్యార్థులు జట్లు జట్లుగా నిషేధాజ్ఞను ఉల్లంఘిస్తూ విశ్వవిద్యాల యావరణంనుంచి బయలు దేరగా 28 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇవాళ జిల్లా మేజిస్ట్రేట్ చేసిన ప్రకటనలో, విద్యార్థులు నగరంలో ఒక శోభా యాత్ర పెట్టేసు నిర్వహించినట్లు తెలియజేశారు. కానపరిషత్ ప్రతినిధి, శాయకుడు, మరికొందరు కానపరిషత్ సభ్యులు, విద్యార్థుల ఊరేగింపుకు అనుమతి ఇవ్వాలని కోరినందున ఊరేగింపు వెంట కాను కూడా ఉంటాయని హామీ ఇవ్వడంచేత, అనుమతి ఇవ్వడం జరిగిందని జిల్లా మేజిస్ట్రేట్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

కోర్కెలు నెరవేరే దాకా ఆందోళన తప్పదు

కి సేల మంది విద్యార్థులు ఉదయం విశ్వవిద్యాల యావరణంనుంచి, కానపరిషత్ మండలి భవనం వరకూ ఊరేగింపుగా వెళ్ళారు. రాష్ట్ర విధానసభలోని విరుద్ధ పక్షపక్ష నాయకులు, ఊరేగింపు వెంట ఉన్నారు. కానపరిషత్ మండలి భవనం వరకు మాత్రమే వెళ్లడానికి అధికారులు అనుమతి ఇచ్చారు.

కానపరిషత్ మండలి భవనం వద్దకు చేరుకోగానే, విద్యార్థులు తమ కోర్కెలను మరొకసారి ఎలుగెత్తి చాటారు. ఆగస్టు 2వ విద్యార్థి సమూహంపై పోలీసు కాల్పులను గురించి న్యాయ విచారణ జరిపించాలని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం ఇవ్వాలని, ఆగస్టు అయిన విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని; విద్యార్థి శాయకులపై వారంట్లను ఉపసంహరించాలని, ఆయుర్వేదకళాశాలవిద్యార్థుల కోర్కెలను నెరవేర్చాలని, కళాశాలలను, పాఠశాలలను వెంటనే తెరవాలని, విద్యార్థుల కోర్కెలు.

పోలీస్, విద్యాశాఖల మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హనుమాన్ సింగ్ రాజీనామా ఇవ్వాలని కూడా విద్యార్థులు కోరారు.

ఈ కోర్కెలను అంగీకరించేదాకా ఊరేగింపులు, రాష్ట్ర వ్యాపిత సమ్మెలు జరుగుతూ ఆందోళన కొనసాగిస్తామని ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుల సమర్థన

రాష్ట్ర కానపరిషత్ ప్రతిపక్ష నాయకులు ఈ విద్యార్థుల అభిలాషలనూ వారి కోర్కెలను బలపర్చారు. శాంతంగా ఉంటూ, వికృతంతో పట్టుదలగా తమ కోర్కెలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సలహా ఇచ్చారు. శ్రీ రాజనారాయణ్ ప్రసంగిస్తూ, నిరాయుధమైన జన సమూహాలపై పోలీసులు కాల్పులు జరపవచ్చా అన్నది ప్రధాన సమస్య. ఒక్క ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమే గాక, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గురించి శ్రీ పంగా ఆలోచించాలి అన్నారు. ఖుర్కండీలాల్, తదితర ప్రతిపక్ష నాయకులు కూడా విద్యార్థుల కోర్కెలను బలపరుస్తూ మాటాడారు.

మధ్యాహ్నం ప్రతిపక్షాల నాయకులు, లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థి కార్యాదరిణ సంఘాన్ని కలుసుకొని, ప్రతిష్ఠంభిన పరిస్థితి పరిష్కారమయ్యే వరకూ, నిషేధాజ్ఞ ఉల్లంఘించ వద్దని సలహా ఇచ్చారు.

కాశీలో పోలీసులపై రాళ్లు

కాశీ నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సాయంకాలం పురమంతా రాళ్ళతో ఊరేగింపుగా వెడుతూ, పోలీసులపై రాళ్ళు వేశారని ఒక సబ్ ఇన్‌స్పెక్టరు కొట్టగా గాయపడ్డారని తెలియవచ్చింది. తరువాత పోలీసులు కల్పించుకొని, ఊరేగింపును చెదరగొట్టారు.

విద్యార్థులు, పలుగురు కాన్‌స్టేబిళ్లను కొట్టి, రెండు దుకాణాలను దోచుకొన్నారని ఒక పోలీసు జీప్‌ను, సమాచారశాఖకు చెందిన ఒక కారును పాడు చేశారని, రెండు ప్రభుత్వ బస్సుల అద్దాలనుపగులగొట్టి, సీట్లలోని పరుపులు చించివేశారని వార్త అందింది.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం విద్యార్థులు నగర, నగరంలో విద్యార్థులందరు ఇవాళ సమ్మె చేశారు.

కాన్పూరులో

కాన్పూరులో విద్యార్థులు, ఆరోగ్యమంత్రి బొమ్మను తయారుచేసి దాంతో ఊరేగింపు జరిపారు. తరువాత సభ ఏర్పాటుచేసి లక్నో విద్యార్థి సమూహంపై పోలీసు కాల్పులనుగురించి న్యాయవిచారణ జరిపించాలని కాల్పులలో చనిపోయినవారి కుటుంబాలకు, గాయపడినవారికి పరిహారం చెల్లించాలని కోరుతూ తీర్మానించారు.

ఆరోగ్యమంత్రి, అంతరంగిక శాఖా మంత్రి రాజీనామా ఇవ్వాలని, ఆయుర్వేద కళాశాల విద్యార్థుల కోర్కెలను అంగీకరించాలని ఈ సభలో కోరారు.

అలహాబాదులో

సివిల్ లైన్స్, వాక్ ప్రాంతంలో (ఇది ప్రధానమైన బజారు) దుకాణాలన్నీ మూసివేసి హర్తాళ్ చేశారు.

కర్నూలు జిల్లా కోవెగి గ్రామంలో విద్యుద్ధక్తి పరిపాలన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత వారం ప్రారంభోత్సవం చేశారు.

87 మంది విద్యార్థుల నిరాహారదీక్ష

జామ్‌నగర్ కళాశాల వ్యవహారం: నలుగురికి ప్రమాదస్థితి

రాజకోట, ఆగస్టు 4: జామ్‌నగర్‌లోని గురూజీ కువార్గా ఆయుర్వేద కళాశాల విద్యార్థులు 87 మంది నిన్నటినుంచీ నిరాహారదీక్ష సాగిస్తున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి చాలా ప్రమాదంగా ఉండటంచేత నిన్న రాత్రి ఆసుపత్రిలో చేర్చారు.

కళాశాల కార్యదర్శి, బలవంతంగా 17 గురు విద్యార్థులను వారి హాస్టలు గదులనుంచి బయటికి గొట్టడంచేత అందుకు అసమ్మతి సూచకంగా విద్యార్థులు ఈ నిరాహారదీక్ష ప్రారంభించారు.

హాస్టల్ గదులనుండి బయటికి గొట్టబడిన విద్యార్థులు నిరాహారదీక్ష ప్రారంభించగా వారిపట్ల సానుభూతి తెలుపుతూ తిత్మా విద్యార్థులు ఈ దీక్షలో చేరారు.

ఆసుపత్రికి అదనంగా కోటు కొనలేకపోవడం వల్ల, హాస్టలు గదులనుండి విద్యార్థులను ఖాళీ చేయించడం జరిగిందని, గదులు ఖాళీచేసిన విద్యార్థులకు ఇతర రక్షణ వసతి కూడా చూపించారని అయితే విద్యార్థులు నిరాకరించారని తెలిసింది.

నిరాహారదీక్ష సాగిస్తున్న విద్యార్థుల తరఫున రాయబారవర్గం ఒకటి, ఈ సాయంత్రం రాష్ట్ర ఆరోగ్యమంత్రిని (తాయన ప్రస్తుతం జామ్‌నగర్‌లో ఉన్నారు) కలుసుకొన్నారు. అయితే వారు చర్చించిన విషయాలేమిటో తెలియలేదు.

హాస్టలు గదులు తిరిగి విద్యార్థులకు ఇచ్చి, కార్యదర్శి క్షమాపణ చెప్పకోవడానికి నిరాహారదీక్ష సాగించడానికి నిశ్చయించుకొన్నామని విద్యార్థులు ప్రకటించారు.

నిమ్నజాతి విద్యార్థులకు ఉపకార వేతనాలు

హైదరాబాదు, ఆగస్టు 5: నిమ్నజాతుల, కులాల విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు దాఖలు చేసేగడువును ఆగస్టు 15 నుంచి 31 కి పెంచాలని రాష్ట్ర నిమ్నజాతి సంఘ ప్రధాన కార్యదర్శి ప్రార్థిస్తున్నారు.

మద్రాసు 'టి సెంటర్'ను కేంద్రమంత్రి శ్రీ కెనడాడ గోపాలరెడ్డి సందర్శించినప్పుడు—

త్రిపుర సరిహద్దుల్లో పాక్ బల సమీకరణం

లక్ష్మీపూర్ గ్రామాన్ని గూర్చి తగాదా

అగర్తలా (త్రిపుర) ఆగస్టు 4:— లక్ష్మీపూర్ అనే భారతీయ గ్రామం సమీపంలో పాకిస్తాన్ తన సైనిక బలగాలను కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి

ఈ గ్రామం భారతదేశం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో వుంది. సరిగా చెప్పాలంటే త్రిపురా, కోమిల్లా (తూర్పు పాకిస్తాన్) సరిహద్దుల్లో వుంది. దీన్ని కొన్నిగోజుల క్రితం పాకిస్తాన్ ఆక్రమించుకొని, ఈ గ్రామం తనదేనని అంటోంది. ఆ గ్రామంలో ఇళ్ళను తనవి అని చెబుతూ వచ్చింది. అప్పుడు భారత ప్రభుత్వం ఆ గ్రామానికి తన పోలీసు బలాన్ని పంపించి, తిరిగి తన అధీనంలోకి తెచ్చుకుంది.

ఆతర్వాత ఈ గ్రామాన్ని తూర్పు త్రిపురా, కోమిల్లా జిల్లా మేజిస్ట్రేటు పరిశీలనచేసి, మంతనాలు జరిపారుగాని, అందువల్ల ఈ వ్యవహారం పరిష్కారం కాలేదు.

ఇప్పుడు పాకిస్తాన్ ఈ గ్రామం సమీపంలో సైన్యాన్ని సమీకరిస్తోంది. దీనికి తగినట్లు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న త్రిపురాలో తన సరిహద్దులను మూసివేసింది. అంతేగాక, పశ్చిమ బెంగాలునుంచి తూర్పు పాకిస్తాన్‌గుండా త్రిపురాకు పోతున్న సరుకులను ఆపేశారట. సరియైన ప్రయాణ పత్రాలతో పోతున్నప్పటికీ, ప్రయాణీకులను నిర్బంధిస్తున్నారు. ఇందువల్ల త్రిపురాకు పోతున్న సరుకు, దాదాపుగా 25 లక్షల ఖరీదు చేసేది, తూర్పు పాకిస్తాన్‌లో చిక్కిపోయింది.

పాకిస్తాన్ అధికారులు సరుకుల మీదుగా త్రిపురాకు పోతున్న సరు

(శ్రీ వ పేజీ చూడుడు)

అధినేతలసభ: భారత్‌కు స్థానమివ్వాలని అమెరికాపై వత్తిడి

['ఆంధ్ర పత్రిక' ప్రతినిధి]

న్యూఢిల్లీ, ఆగస్టు 4: అధినేతల సమావేశంలో భారతదేశాన్నికూడా చేర్చాలని, ఇక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయంవారు వాషింగ్టన్‌లోని తమ ప్రభుత్వాన్ని వత్తిడిచేస్తున్నట్లు తెలిసింది.

ఇటీవల పత్రికా విలేఖరుల సమావేశంలో డల్లెస్ ప్రసంగాన్నిబట్టి, అధినేతల సమావేశంలో భారతదేశం పాల్గొనడం అమెరికాకు పూర్తిగా ఇష్టం లేదనిగాని, ఈ సమావేశంలో యిక భారతదేశానికి ప్రవేశం ఉండదనగాని చెప్పడానికి వీల్లేదు.

భారతదేశంకూడా పాల్గొన్నట్లయితే తిత్మా రాజ్యాలను ఆహ్వానించడంలో భద్రతామండలి ఎగుతోక్కలని వచ్చే ఇబ్బందులను మాత్రమే ఆయన వివరించారు.

ఇక్కడి బ్రిటిష్ హైకమీషన్ కూడా అమెరికా రాయబారి కార్యాలయం అవలంబించిన ధోరణే అనుసరిస్తున్నట్లు తెలిసింది.

భారతదేశాన్ని ఆహ్వానించకపోవచ్చు

న్యూయార్క్, ఆగస్టు 5: అధినేతల సమావేశం సోమవారం తెల్లవారాక జరగవచ్చు. అయితే సోవియట్ సమాధానమేమిటో తెలిసేదాకా ఇది మిద్దంగా

(శ్రీ వ పేజీ చూడుడు)

చేనేత పరిశ్రమకు ముడిసరుకుల కొరత

బొంబాయి, ఆగస్టు 4: అవసరమైన ముడిసరుకులు లభించక చేనేత పరిశ్రమ అస్తవ్యస్తమయేటట్లున్నదనీ, చేనేత వారిలో ఇందువల్ల చాలా నిరుద్యోగత కలుగగలదనీ ఈ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆరుగురు నేడొక ప్రకటన చేశారు.

చేనేతవారికి కావలసిన నూలు, రంగులు, రసాయనాల ధరలు ఇబ్బడి, ముబ్బడిగా పెరిగిపోయాయంటూ, ఇవి సరసమైన ధరలకు, తగినంతగా లభించేటట్లు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. ప్రకటన చేసినవారిలో శ్రీ యం తులసీదాసు, కొండా లక్ష్మణ్ వున్నారు.

సేనల ఉపసంహరించి వేయాలని కృష్చేవ్

పరిస్థితులు ఎట్లా పరిణమిస్తాయో అని రష్యా ప్రధాని ఆందోళన

లండన్, ఆగస్టు 4: "పశ్చిమాసియా సంఘటనలలో విదేశీ వాలంటీర్లు పాల్గొన్నట్లయితే, నిజంగా యుద్ధం వచ్చేసినట్లే. అటువంటి యుద్ధం రాకుండా చేయడం, లెబనాన్‌కు వలంటీర్లనుగాని, సైనికులనుగాని పంపించకుండా ఉండటం మంచిది" అని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృష్చేవ్ భారతీయ విలేఖరులతో అన్నట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

"పిలవని పేరంటంగా బయటనుంచి వచ్చేవారి ప్రమేయమేమీ లేకుండా, లెబనాన్ జోర్డాన్ ప్రజలు స్వేచ్ఛగా జీవించడం చాలా ఉత్తమం" అని శ్రీ కృష్చేవ్ చెప్పారు.

కిందటి నెల సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ విమానంలో మాస్కో వచ్చారని, పశ్చిమాసియా అరబ్ రాజ్యాలలో శాంతిని స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అవసరమైన దర్యాప్తులన్నీ తీసుకోవాలని అంగీకారం కుదిరిందని, సోవియట్ ప్రధాని చెప్పినట్లు టాస్ వెల్లడించింది.

గ్రీకు వారం భారతీయ పత్రికా విలేఖరులను, త్రెమ్లిన్ భవనానికి ఆహ్వానించి వారితో మాటాడుతూ "నాకు, నాసర్‌కు అభిప్రాయ భేదమేమీ లేదు"ని చెప్పారు.

"బ్రిటిష్, అమెరికన్ దురాక్రమణల వల్ల పశ్చిమాసియాలో ఏర్పడిన పరిస్థితి గురించి మేము ఉభయులమూ ఒకే విధంగా అభిప్రాయ పడ్డాం."

"శాంతంగా, స్వేచ్ఛగా బ్రతికాలన్న ప్రజల ఆకాంక్షను, ఇప్పటికీ గుర్తించకుండా ఎవరైనా పరాయి పలుకుబడిని, సామ్రాజ్య వాదాన్ని ఇంకా అనుసరించాలని తలిస్తే, అటువంటి వారు చరిత్రగతిలో వెనుకపడిపోతారు. తప్పరు"

"ముందు ముందు అంతర్జాతీయ పరిణామాలు ఎలా ఉంటాయో, ఏమైనా భాగుపడతాయా లేక ఇంకా అధ్వాన్నమౌతాయో కనిపెట్టాలంటే, రాజకీయ వేత్తలమైన మాకు కొంచెం వ్యవధి కావాలి."

ఆంగ్లో అమెరికన్ దురాక్రమణ లక్ష్యం

లెబనాన్ జోర్డాన్‌లలో, అమెరికన్ బ్రిటిషు సేవలను దింపడంలో అసలు ఉద్దేశ్యం సామ్రాజ్యవాదానికి ఇరాక్ రిపబ్లిక్‌పై దండయాత్ర చేయాలని, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను ధ్వంసంచేసి, మళ్ళీ వెనుకటి వలస ఆధిపత్యం ఏర్పడేందుకు అనువైన పరిస్థితులు సృష్టించాలి. ఇంతకుమించి వేరే ఉద్దేశ్యం లేదు."

"ప్రజల వత్తిడి భరించలేక, దురాక్రమణ దారులు, తమ దురాక్రమణ దర్యాప్తు ముసుగు కప్పివేస్తూ వచ్చింది. వారి ఆదరిపాటు దర్యాప్తులు కొంత తిగ్గినా, ఇంకా వాగు తమ బలాలను కూడదీసుకొంటూనే ఉన్నారు. కనుక ఈ పరిస్థితుల్లో శాంతికాముకులైన ప్రజలు చాలా అప్రమత్తులుగా ఉండాలి" అని శ్రీ కృష్చేవ్ హెచ్చరించారు.

భారతదేశంలో ఇరాక్ నూతన రాయబారి

లండన్, ఆగస్టు 4: ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వం ఇరాక్ వ్యాయవాదుల సంఘ కార్య నిర్వాహకవర్గ మాజీ అధ్యక్షుడు శ్రీ హుస్సేన్ జలీల్‌ను భారతదేశంలో రాయబారిగా నియమించినట్లు కెయిరో రేడియో ఈరోజు ప్రకటించినది. బాగ్దాద్‌లో నిన్న ముగ్ధ ప్రాచ్య వార్తా సంస్థ విలేఖరి ఈ సమాచారం తెలియపరచినట్లు కెయిరో రేడియో వెలడి చేసినది.

అమ్మాన్‌లోని భారత కాయభారకార్యాలయం ద్వారా జోర్డాన్ ఇరాక్ అనిపాస్తుల రక్షణ బాధ్యత వహించమని భారత ప్రభుత్వాన్ని కోరడానికి కూడా ఇరాక్ రిపబ్లిక్ రేడియో ప్రకటించినది.

జోర్డాన్ భవిష్యత్తు

జనవాక్యం జరపాలని ఇరాక్ ప్రధాని ప్రకటన

బాగ్దాద్, ఆగస్టు 15: జోర్డాన్ భవిష్యత్తును నిర్ణయించడానికి జనవాక్యం జరపాలని ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీంఖాసిం ప్రకటించారు.

"హుస్సేన్‌రాజు కాకు మరణశిక్ష విధించారు. కాని ఆయనపై మేము ఎలాంటి చర్యా తీసికోవడంలేదు. 'ఆదేశ భవిష్యత్తును ఆదేశప్రజలే నిర్ణయించుకోవాలి' అని పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రధాని అన్నారు.

బాగ్దాద్ కూటమిని ప్రస్తావించి, ఆ కూటమిలోని ఇతర రాజ్యాలను సంప్రదించకుండా తాము ఈ ఒప్పందంపై ఎలాంటి నిర్ణయంతీసికోమని శ్రీ ఖాసిం స్పష్టంచేశారు.

"అన్నిటికన్నా ముందు మేం మమ తిలో సభ్యులం. మా భద్రతకు విఘాతమైన ఇతర సభ్యదేశాలు శిద్దవహిస్తాయనే విశ్వసిస్తున్నాం" అన్నారాయన.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల

సాంకేతిక నిపుణుల చర్చల ఆఖరిదశ

జనీవా, ఆగస్టు 4: అణ్వస్త్రపరీక్షల నిలుపుదలకు సంబంధించిన సాంకేతిక విషయాలగురించి చర్చలు కొనసాగించడానికి ప్రాక్పశ్చిమదేశాల నిపుణులు నేటి అపరాహ్నం సమావేశమైనారు. అణుశుద్ధజల నాంబులు పేలుడు కనుగొనేమార్గాలు అన్వేషించడం వారి ప్రధానలక్ష్యం.

ఈ సమావేశంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, రష్యా, చెకోస్లావాకియా, పోలెండు, రుమేనియా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

నిపుణులచర్చలు ఆఖరిదశలో ఉన్నవని, అణ్వస్త్రపరీక్షల నిలుపుదలకు జరుగుతోన్న ఒప్పందం అమలుపరచడానికి తగిన పర్యవేక్షక వ్యవస్థస్వరూపం గురించి వారు చర్చలు ప్రారంభించారని సమావేశం ప్రతినిధిఒకరు చెప్పారు. అలాంటి ఒప్పందం జరుగుతోన్న పక్షంలో ఈ పర్యవేక్షణపద్ధతి అమలులోనికి వస్తుంది.

అణు శుద్ధజలనాంబుల పేలుడు కనుగొనడానికి అయిదుమార్గాలు అనుసరించే విషయమై ప్రాక్పశ్చిమదేశాల నిపుణులకు ఇదివరకే అంగీకారం కుదిరినది.

జీతాలు పెంచకపోతే ఈ 20 తరువాత సమ్మె

హైదరాబాదు పురపాలక సంఘ కార్మికుల నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 5: తమకు హెచ్చు జీతం, మరో ఆరు రూపాయలు భిక్షం ఇవ్వాలనీ, లేకపోతే ఈ నెల 20 వ తేదీ తరువాత సమ్మె చేస్తామనీ హైదరాబాదు పురపాలక సంఘ కార్మికులు పురపాలక సంఘ అధికారులకు తెలియజేశారు.

కార్మికుల కోర్కెలను గురించి హైదరాబాదు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్, కమీషనరు శ్రీ టి. యస్. రాజు, స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ సంజీవయ్యకు నివేదించి, సహాయం చేయాలని విన్నవించారు. వారి విజ్ఞప్తి సానుభూతితో పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

అఖిల భారత 'దర్శపరిశ్రమ' గోష్ఠి ఒకటి ఇటీవల హైదరాబాదులో జరిగింది. దర్శవస్తువుల ప్రదర్శనలో మంత్రులు శ్రీ ఆనందాచారి [illegible] శ్రీ [illegible] తదితరులు.

ప్రకటన

పిడుగురాళ్లలో (గుంటూరు జిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక. భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ K. V. L. N. శర్మప్రసాదగారు నియమించబడినారు. 1-8-1958 నుండి నియమించబడినది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

సికింద్రాబాద్ రేసులప్పుడు

శ్రీ లీలాభవన్

నందు మకాం చేయండి.

శాకాహారభోజనము, విశ్రాంతి, పరిహారశాల (లైబ్రరీ ఫ్యాన్ ఎదురు)

రాష్ట్రపతి రోడ్ : సికింద్రాబాద్

* అన్ని వసతులున్న గదులు
* శుద్ధమైన భోజనము
* నగర కేంద్రంలో నున్నది.

తంతి: COMFORT ఫోన్: 6597.

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

టెండరు నోటీసు

నిర్ణయించిన ఫారములోను దూపబత్తీలలోను పాంపిల్సును, సేమనరీ సామగ్రి, టైప్ రైటరు. దూపబత్తీలబట్టకు కావలసిన వానితోసహా సప్లయి చేయుటకు 11-8-58 తేదినగాని అంతకు ముందుగాగాని ఆఫీసువారికి చేరునట్లు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు, షరతులు కావలసినవారు మనియార్డరు ద్వారాగాని లేక పోస్టల్ ఆర్డరుద్వారాగాని రు. 2/-చెల్లించి, పొందవచ్చును.

పి. అన్నారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి. టి. దేవస్థానములు, 2-8-58.

పరంగల్లులో బంగళా అమ్మకము

1958 జూలై 8-వ తేదీన పైబంగళా అమ్మకము ప్రకటనకు దరిమిలా, సదరు బంగళా కొనదలచిన వారినుండి సీలు చేసిన ఆఫర్లు అందుకొనుటకు ఆఖరు తేది 1958 ఆగస్టు 16-వ తేది శనివారం మధ్యాహ్నం 1 గంటవరకు పొడిగింపబడినది. ఇందువెంట తెలుపడమైనది. డిపాజిటు విడిగా పంపవలెను. సీలు చేసిన ఆఫర్లు గల కవరు 1958 ఆగస్టు 18-వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటలమధ్య తెరువబడును.

మేనేజింగు డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, ఛాఫెల్ రోడ్, కన్‌ఫెక్షనరీ, పోస్టు బాక్సు నెం. 165, హైదరాబాద్-దక్కన్.

టి. టి. దేవస్థానములు, తిరుపతి

తిరుపతి, టి.టి.డి. ట్రాన్స్పోర్టు వర్క్సు షాపులో అసిస్టెంటు ఫిట్టర్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు తాత్కాలికములు. కాని పొడిగింపబడవచ్చును. జీతం స్కేలు రు. 35-1-45 కలదు. ఇతర అలవెన్సులు రూల్సు ప్రకారం చెల్లించబడును. దరఖాస్తుదార్లకు యేళ్ళకొకర్కైన్డ్ మోటారు వర్క్షాపులో గాని కనీసము 8 సంలు పనిచేసిన అనుభవము ఉండవలెను. దరఖాస్తు పెంట యోగ్యత పత్రముల కాపీలు జతపరుస్తూ, దరఖాస్తుదారు తన వయస్సు, కులము, యోగ్యతలు, అనుభవము వగైరా వివరాలతో, దరఖాస్తులు 10-8-58 తేదీలోగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి చేరునట్లు పంపవలెను. ఇప్పటికే ఉద్యోగములో నుండువారు తమ దరఖాస్తులను తమ ప్రస్తుత యజమానుల ద్వారా పంపవలెను. టి.టి.డి. దేవస్థానము ఉద్యోగములో ఉంటూ, అవసరమైన యోగ్యతలుగల వారు, కూడా దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తుదార్లు తమ సామర్థ్యము పరీక్షించు టెస్టునకు, ఇంటర్వ్యూకును, పిలిచిన రోజుల తమ స్వంత ఖర్చుతో వచ్చుటకు సిద్ధముగా నుండవలెను. మరియు ఆర్డరు వచ్చిన తరువాత రెండు వారములలోగా ఉద్యోగములో వచ్చి చేరుటకుకూడా తిరియారుగా వుండవలెను.

సి. అన్నారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి. టి. దేవస్థానములు/31-7-58.

మాచ్‌కుండ్ హైడ్రో ఎలెక్ట్రికల్ స్కీమ్

ముఖ్య గమనిక

మాచ్‌కుండ్ హైడ్రోజెన్‌లోని జాలా ఫుట్టిపడ్డను, చికిన్ ఫుట్టి అనకడిలీల మగ్గనుగల క్యాంపు ఆవరణలు, పసులు జరిగేచోట్లు, నిషిద్ధస్థలాలుగా ఒరిస్సా ప్రభుత్వపు 14-7-56 లా. 1590-పి. నెం. ఉత్తరువు ద్వారా ప్రకటింపబడినవి. అందుచేత యీ దిగువ వ్రాయబడిన అధికారులలో యే ఒక్కరి అనుమతిలేనా పొందనిదే ఎవ్వరునూ ఆయా నిషిద్ధస్థలాలలోనికి ప్రవేశింపరాదు.

1. జిల్లామేజిస్ట్రేటు, కోరాపుటి.
2. జిల్లాసూపరింటెండెంటు, కోరాపుటి.
3. సూపరింటెండింగ్ ఇంజనీరు, మాచ్‌కుండ్.
4. స్పెషల్ ఆఫీసరు, మాచ్‌కుండ్.
5. రిసిజనల్ ఇంజనీరు, ఆపరేషన్, అనకాపల్లి.

ప్రాజెక్టు సందర్శింపగోరువారు తరువాత ఎట్టి యిబ్బందులకు లోనుగాకుండా పై అధికారులలో నెవరొక్కరిదైనా అనుమతి పత్రములు లేకుండుటకు ముందుగానే పొందియుండవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
మాచ్‌కుండ్ హైడ్రో ఎలెక్ట్రికల్ స్కీము,
మాచ్‌కుండ్, కోరాపుట్ జిల్లా.
ఒరిస్సా.

'చావో, బ్రతుకో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైంది'

అహింసావలంబనే శరణ్యం: యువజన సమావేశంలో రాష్ట్రపతి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 4: ప్రపంచం నేడున్న పరిస్థితిలో, చావో, బ్రతుకో తేల్చుకోవలసినసమయం ఆసన్నమైనదని, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

మనోవాక్కాయ కర్మల్లో అహింసావలంబనే శరణ్యమని, ప్రపంచ యువజన సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ పరిస్థితుల్లో మధ్యేమార్గం అనేది ఏదీలేదని గూడా వీరు స్పష్టం చేశారు.

ఇప్పుడు యిరుయుందూ గూడా, మహాత్మాగాంధీ అహింసా సందేశాన్ని గనుక పాటిస్తే మానవులకు రక్షణ ఏర్పడుతుందని ప్రపంచ యువజన మహాసభ అధ్యక్షస్థానంలో ఏర్పాటైన జాలుగల అంతర్జాతీయ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

ఈ సందేశాన్ని సరిగా అవగాహన చేసుకుంటే, దానిని ఆమోదించి, ఆచరణలో పెట్టటం సులభం. శాస్త్రవిజ్ఞానము, సాంకేతిక అభివృద్ధుల మూలంగా చావో బ్రతుకో నిర్ణయించుకోవలసిన స్థితికి మనమిప్పుడు చేరుకొన్నాము. ప్రపంచయువజనులు, సుఖమయ జీవితాన్నే కాంక్షిస్తూ, అలాంటి జీవితిగమ్యాన్ని చేరుకోటానికి సరిఅయిన పంథానే ఎన్నుకోగలరని ఆశిస్తున్నాను. వారికి అలాంటి వేకొన్ని ప్రసాదించవలసిందిగా భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను గూడా. ప్రపంచానికిది అత్యంత క్లిష్టమము, కఠినమయిన కాలము. యువకుల కళ్ళు తెరచి ప్రస్తుత ప్రతిష్టంబనకు తాము గూడా లోనుగాకుండా, తమ భవిష్యత్తును సుఖమయం చేసుకోటానికి కృషి చేయాలి.

కొంచెం జాగ్రత్తగా విషయాన్ని పరిశీలిస్తే ఒకరికొకరు సుఖాలాకరు అవగతం చేసుకోలేక పోతున్నారనే ప్రధానవిషయం మనకు బోధపడుతుంది. మలోవిధంగా చెప్పాలంటే, ఒకరి నొకరు విశ్వసించలేకపోతున్నారు. దీనికంతటికీ మూలకారణం, హృదయాల్లో దాగివున్న దౌష్ట్యము, దౌర్జన్యమూను. ఇవే ఒక్కొక్కప్పుడు మాటల్లోనూ, మరొకప్పుడు చేతల్లోను బయటపడుతూ ఉంటవి' అని రాష్ట్రపతి వల్లడి చేశారు.

కలందోస్తుల ఉద్యమం ప్రశంస

కలందోస్తుల ఉద్యమాన్నీ, ప్రపంచ కలందోస్తుల సమితి జరిపిన కృషినీ, శ్లాఘిస్తూ వీరింకా యిలా అన్నారు: ముఖాముఖి కలుసుకోవటం ద్వారా ఏర్పడే స్నేహాలంకంటే, ఒక్కొక్కప్పుడు కలంమూలంగా ఏర్పడ్డస్నేహమే పదికాలాలపాటు నిలుస్తుంది. ఈ రెండువిధాల దోస్తీ మేళవించినప్పుడు, యిక దానికి పట్టపగ్గాలుండవు. అప్పుడది చిరస్థాయిగా వర్ధిల్లుతుంది.

అంతర్జాతీయంగా శాంతిని పటిష్టం చేయటానికి, యీ విధమైన కలందోస్తి చాలా సహాయకారిగా ఉంటుంది. ప్రపంచ శాంతి సుస్థిరభావాలు వివిధ తెగవాళ్లకు గలకారణాలకు స్వస్తి చెప్పటం, ఒక వేళ అలాంటి పేమైనా ఉత్పన్నమైతే వాటిని శాంతియుతంగా పరిష్కరించుకోవటం, అనేది మహా ఉదాత్తమైన ఆశయం. అలాంటి ఆశయాన్ని నిరేశించుకోవటం తప్పనిసరి కూడాను. మానవజాతి నశించిపోకుండా నిలిచి ఉండాలంటే అంతకంటె గత్యంతరం లేదు. కాబట్టి మహా తరమైన యీ ఆశయసిద్ధికి ఎలాంటి కృషిజరిగినా, దానిని ప్రోత్సహించవలసినదే. అందులో కొప్పకృషి, స్వల్పకృషి అనే తారతమ్యంలేదు.'

భారత శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి యీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, ప్రపంచప్రజల సత్సంకల్పతను సాధించవలసిన ఆవశ్యకత, నెమ్మనంతంగా యిదివరలో ఎన్నడూ ఏర్పడలేదన్నారు.

ఇంతకు ముందు పార్లమెంటు సభ్యుడు ప్రపంచకలం దోస్తుల సమితి కార్యవర్గ డైరెక్టరు అయిన శ్రీ రాధారమణ్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

నాసర్ సందేశం

'ప్రపంచ యువజన మహాసభ పదవ వార్షికోత్సవం సందర్భంలో, మీ ఉదాత్త ఆశయాలు జయప్రదం కావాలని కోరుతూ నాశుభాకాంక్షలు పంపుతున్నాను; ప్రజల సౌఖ్యానికీ, ప్రపంచ శాంతికీ పాటుపడటానికి, మా యువకులకు తగు శక్తిని యివ్వటంలో శక్తికొలది కృషి చేస్తామని సంయుక్త అరబ్ రిపబ్లిక్ తరఫున వాగ్దానం చేస్తున్నాను.' అని అధ్యక్షులకు శ్రీ నాసర్, యీ సమావేశానికి ఒక సందేశం పంపించారు.

రాధాకృష్ణన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 4: స్వేచ్ఛావికాశ లేకుండా, ఒకరోజులపట్టు సదస్సు జరుపకుండా, ఎలాగోలపట్టు సదస్సు జరుపుకోమని భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రపంచంలో ఆలోచనాపరులు, యుక్తాయుక్తవిచక్షణలు అయిన వారికి విశేషమైన వ్యథ కలిగించినది."

పరమాణుశక్తిని తెలుసుకోవడం గురించి మంచికే అయినా చెడు చేయడానికి దానికి ఉన్న అవకాశాలు గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు: "మానవులితో నిమిత్తంలేని శక్తుల ప్రభావంవల్ల కానీ, మానవాతీతమైన విధివిధానంమూలంగా కానీ మానవజాతికి వినాశం సంభవించదు. మానవజాతి వశంచేసుకోవటమంటూ సంభవిస్తే మానవులకి ఉన్న మొండి పట్టుదల సర్వము మాత్రమే దానికి కారణం అవుతాయి. వాటివే క్రీనులు విశృంఖలమైన అధికారదాహమని అన్నారు. దాని మూలంగానే చరిత్రలో అనేకమైన అమానుషకృత్యాలు జరిగినవి."

అయినప్పటికి నిరాశచెందవలసిన పనిలేదని ఆయన అన్నారు.

నవ సమాజం నిర్మాణం అవుతున్నదనే ఆశాభావంతో ఆత్మస్వాతంత్ర్యం కలిగి జాగరూకమైన విధంగా వర్తించే విభిన్న దేశాలవారు జాతులవారు కలిసి ఉంటే విశ్వమానవ సమాజం నిర్మాణం అవుతున్నదనే ఆశాభావంతో ప్రతి విధులు తీసుకోటానికి ఇళ్ళకలరని విశ్వసిస్తున్నట్లు డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పారు.

ఈ మహాసభలో 60దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

పరిపాలనలో రాజకీయ నాయకుల జోక్యం

కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటనపై నంబూద్రిపాద్ విమర్శ

తిరువేంద్రం, ఆగస్టు 4: ఒక రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా సందర్భంగా చేసే పనులు సబబులే సబబులు గురించి రాజకీయపక్షాల నాయకులు బహిరంగంగా ప్రస్తావించవచ్చునేమో ఆలోచించండి-అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అఖిల భారత కాంగ్రెస్ నాయకులనూ, కేంద్ర ప్రభుత్వ నాయకులనూ కోరారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాదిక్ అలీ నిన్న కేరళలో పరిస్థితిపై చేసిన ప్రకటనలో ఒక రిజర్వు డివిజనల్ ఆఫీసరు బదిలీగురించి, ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును తాత్కాలికంగా ఉద్యోగంలోనుంచి తొలగించటం గురించీ ప్రస్తావించి వున్నారు.

శ్రీ నంబూద్రిపాద్ ఆయన ఆలిభరణా అ విషయాలను ప్రస్తావించటాన్ని విమర్శిస్తూనే అఖిల భారతి నాయకులకు ఈ ప్రశ్న వేశారు. దేశమంతటా పరిపాలన సాగిస్తున్న ఒక రాజకీయపక్షం ప్రధాన కార్యదర్శి ఇంకోపక్షం పరిపాలన సాగిస్తున్న ఒక రాష్ట్రంలో పరిపాలనా సందర్భంగా జరిగే దర్యాలను ఈ విధంగా ప్రస్తావించటం ఆ రాష్ట్రపు పరిపాలనా వ్యవహారాలలో బహిరంగంగా జోక్యం చేసుకోవటమేనని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. ఈ ధోరణిని సకాలంలో అరికట్టకపోతే ఉద్యోగులలో పార్టీ రాజకీయాలను ప్రవేశపెట్టినట్లే అవుతుంది. కనుక ఈ ధోరణిని బహిరంగంగా నిరసించాలనీ, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణ సందర్భంలో, న్యాయ, రాజ్యాంగ నిబంధనలకు లోబడి అధికారాన్ని చెలాయించవలసింది రాష్ట్రప్రభుత్వమేననీ, ఏ రాజకీయ పక్షం తాలూకు అఖిలభారత వ్యవస్థగానీ, రాష్ట్రీయ వ్యవస్థగానీ ఇందులో జోక్యం చేసుకోరాదనీ ప్రధానమంత్రీ, కేంద్ర ప్రభుత్వ ఇతర నాయకులూ, కాంగ్రెస్ అధిష్ఠానం కర్తవ్యం స్పష్టం చేయాలనీ కోరుతున్నాను. అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

శ్రీ పాదిక్ అలీ ప్రకటనకు జవాబుగా శ్రీ నంబూద్రిపాద్ నేడే ప్రకటన చేశారు. అందులో ఇంకా ఈ విధంగా వుంది: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈ రాష్ట్రపు కాంగ్రెసువారితో చేరి ప్రభుత్వాన్ని దుయ్యబట్టటానికి దిగినందుకు విచారిస్తున్నాను. ఈ దుయ్యబట్టటంలో ఆయన ఇదివరకటి ఆరోపణలనే తిరిగి వల్లించారు. అది కూడా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ కూ వారికు ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్న సమయంలో, శ్రీ ఢేబర్ వ్రాసిన దాన్నిబట్టి చూస్తే, ఆయన ఇక్కడి స్థితిగతుల నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని పడుతూపుల పడుతున్నట్లు వారు అనిపించింది. ఒక చెంప తమ అధ్యక్షులు వ్యక్తిగత ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా బుజ్జగిస్తూ చేసుకోవటానికి ప్రయత్నిస్తున్న విషయాన్నే ఇంకో చెంప కార్యదర్శి బహిరంగంగా ప్రకటించటం సక్రమమేనా ప్రజలే నిర్ణయించాలి.

కాంగ్రెసు అధ్యక్షుని కోరికపై కేరళలో ఇటీవలి సంఘటనల గురించి ముఖ్యమంత్రి ఒక విపులమైన వివేదికను పంపినట్లు తెలిసింది.

ఢేబర్‌తో కేరళ కాంగ్రెస్‌వారి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4: కేరళలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధిబృందం నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్‌ను కలుసుకొని చర్చించారు. ముగ్గురు సభ్యులుగల ఈ ప్రతినిధి బృందానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. ఎ. దామోదరమీనన్ నాయకత్వం వహించారు.

అధ్యక్షులితో వీరు మాట్లాడినప్పుడు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాదిక్ అలీ, కార్యవర్గ సభ్యుడు శ్రీ మాదవన్ నాయర్ కూడా అక్కడ వున్నారు.

ఉపాధ్యాయుల నిరసన సమ్మె

తిరువేంద్రం, ఆగస్టు 4: ఉపాధ్యాయులకు జీతభత్యాల మార్పు ప్రయోజనాలు 'కావాలని లేకుండా చేసినందుకు', నిరసనగా కేరళ ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులు నేడుదయం 45 నిమిషాలసేపు సమ్మె చేశారు. ఈ సమ్మె కొత్తిరవరగా జరిగింది. ఎల్లాగంటే ఈ 45 నిమిషాల సేపూ ఉపాధ్యాయులు "నీమనున్నపుకణికలు" మునుకోలేదు. ప్రభుత్వ పాఠశాలా ఉపాధ్యాయ సమాఖ్య పిలుపుపై ఈ సమ్మె జరిగిందని సమాఖ్య కార్యదర్శి తెలిపారు.

'కమ్యూనిస్టులతో పొత్తు కుదరదు'

కేరళ ప్రజాసోషలిస్టు కార్యదర్శి ప్రకటన

తిరువేంద్రం, ఆగస్టు 4: దౌర్జన్యంతో నియంతృత్వ స్థాపనకు ప్రయత్నించే కమ్యూనిస్టు పార్టీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయటానికి తాము సమ్మతించబోమని కేరళ ప్రజాసోషలిస్టు పక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీధరన్ నేడు ప్రకటించారు.

కేరళలో మధ్యేమ మంత్రి వర్గం ఏర్పాటు చేయటానికి కమ్యూనిస్టులతో కలవవలసి వింది గా ప్రజాసోషలిస్టు విప్లవాత్మక సోషలిస్టు పక్షాలను శ్రీ ఎస్. ఎ. డాంగే ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఆ ఆహ్వానంపై వ్యాఖ్యానంచేస్తూ శ్రీ శ్రీధరన్ కమ్యూనిస్టుల ఈ ఎత్తులు తమకు కొత్త కాదన్నారు. శ్రీ డాంగే 'స్నేహపూర్వక ఆహ్వానం'లో వుద్దేశం కేరళలో కమ్యూనిస్టు పక్షమూ, ప్రభుత్వమూ సాగిస్తున్న దౌర్జన్య పరిపాలన గురించి ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలియకుండా చేయటమూ, కమ్యూనిజం చాలా మంచిదనే భావం కలిగించటమేనని ఆయన అన్నారు. మంగళూరులో జరిగినదాన్ని, కేరళలో జరుగుతున్న దాన్ని చూసినమీదట కమ్యూనిస్టుల ఉద్దేశాలగురించి తమకు ఇంకేటువంటి భ్రమలూ లేవనీ, గడచిన పదహారు మాసాలలో కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం రాజ్యాంగంలోని ప్రతి ప్రజాతంత్ర నిబంధనలనూ, నియంతృత్వ పరిపాలనకు పునాదులు వేయటానికీ, బెదరుకు, భీతి, హత్య ద్వారా ప్రతి పక్షాలను అణచి వేయటానికీ ఎట్లా దుర్వినియోగం చేసిందో తాము చూశామనీ, ప్రజాతంత్ర సామ్యవాదులుకోరే తమ పక్షానికి దౌర్జన్య నియంతృత్వాలకోరే కమ్యూనిస్టు పక్షానికి ఎటువంటి సామ్యమూ లేదనీ, కమ్యూనిస్టు పక్షంతో తమ పక్షానికి ఎన్నడూ పొత్తు కుదరదనీ శ్రీ శ్రీధరన్ అన్నారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి అమలుజరపదగు పథకాలు

మంత్రి శ్రీ భగవంతరావు సూచన

హైదరాబాదు, ఆగస్టు 4: చేనేతపరిశ్రమ అభివృద్ధికి మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగు పథకాలనూ, అవలంబించదగు విధానాలనూ పరిశీలించేందుకు దక్షిణాపథంలోని రాష్ట్రాల పరిశ్రమల మంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తే బాగుంటుందని పరిశ్రమలమంత్రి శ్రీ అనగాని భగవంతరావు సూచించారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి మూడవ పంచవర్ష ప్రణాళికలో అన్ని రాష్ట్రాలలో ఒకే ఒక విధానాన్ని అవలంబించడానికి వీలుగా, చేనేత పరిశ్రమలో తయారు కావలసిన వస్త్రాల కేటాయింపు, మరమగ్గాలను వాడుకలోకి తీసుకువచ్చే వ్యవహారం, వస్త్రాలపై ఎక్సయిజు సుంకంవంటి సమస్యలను ఇటువంటి సమావేశంలో పరిశీలించే వీలు ఉంటుందని పత్రికల ప్రతినిధులతో మంత్రి శ్రీ భగవంతరావు అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో చట్టబద్ధమైన ఖద్దరు, గ్రామ పరిశ్రమల మండలిని ఏర్పాటు చేయడానికి వినియోగపడే బిల్లును త్వరలో ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు.

పూర్వ హైదరాబాదు రాష్ట్రంలో చట్టబద్ధంగా ఏర్పడిన ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలి ఉండేది. ఆ మండలి తెలంగాణాలో పనిచేసే ఏర్పాటు చేసేముందు, హైదరాబాదు ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలిని మూడు భాగాలు చేసి దాని ఆస్తులనూ అప్పులనూ కర్ణాటకం, మరాట్వాడా, తెలంగాణాలమధ్య పంపిణీ చేయవలసి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన బిలు, పూర్వ ఆంధ్ర ప్రభుత్వం తయారు చేసిన బిల్లు మాదిరి బిల్లునే ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ పరిశీలనకు రానున్నదని మంత్రి చెప్పారు.

పూనాలో జరిగిన అఖిల భారత ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలి సమావేశంలో పాల్గొని మంత్రి శ్రీ భగవంతరావు ఇక్కడికి తిరిగి వచ్చారు. కుటీర పరిశ్రమలకు ఆర్థిక సహాయ మిచ్చే ప్రత్యేక ఆర్థిక సంస్థను ఏర్పాటు చెయ్యాలని తాను చేసిన ప్రతిపాదన పట్ల కొన్ని రాష్ట్రాలు పంతొమ్మిదిన్నర శాతం సుంకం వసూలు చేయటానికి నిర్ణయమేమీ జరగలేదన్నారు. చేతి పనులలో తయారయ్యే వస్తువులను చేతి పనులను ప్రదర్శించి, వస్తువులను విక్రయించే కేంద్రాలను జిల్లా ప్రధాన కేంద్రాలలోనూ, ఇతర రాష్ట్రాల రాజధానులలోనూ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రి అన్నారు. ఇంకా ఇట్లా వివరించారు: "ఖద్దరు, గ్రామ పరిశ్రమల మండలి నిర్వహణాధికారాలు జాతీయులనుంచి ఖద్దరు పరిశ్రమ కార్యకర్తలకు మారింది. చివరికి నిర్వహణాధికారాన్ని పనివారికి మార్చడం ఆశయంగా కనిపిస్తుంది. గ్రామాలలోని పరిశ్రమలకూ గ్రామాల ఆర్థిక వ్యవస్థకూ అవినాభావసంబంధం ఉన్నది. కనుక ఖద్దరును ఖద్దరు పరిశ్రమ కార్యకర్తలకు వదలి, గ్రామ పరిశ్రమలను గ్రామాలలోని చేతిపనుల నిర్వహణకు వదిలితే బాగుంటుందని నా ఉద్దేశం."

"నవోదైనసంస్థ అయినా, నవోదుకాని సంస్థ అయినా, ఖద్దరు గ్రామ పరిశ్రమలలో ఏదో ఒకదాని వ్యవహారాలను మాత్రమే ఒక సంస్థ చూడాలి. కేంద్రచట్టంలోకూడా ఖద్దరుకూ, గ్రామ పరిశ్రమలకూ విడివిడిగా డబ్బు ఏర్పాటుచేసే వీలు ఉన్నది-అదే సౌకర్యాన్ని రాష్ట్రాలకుకూడా వర్తింపచేయవచ్చు. ఈ సూచనకు అఖిల భారత ఖద్దరు గ్రామ పరిశ్రమల మండలి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశం

ఆరవతేదీన మొదటి సంపుటం ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగస్టు 4: ఆంధ్ర విజ్ఞానకోశం మొదటి సంపుటానికి ఈ నెల 6-వ తేదీ సాయంకాలం ఆరింటికి కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఆవిష్కరణోత్సవం చేస్తారు. ఈ సభ ఆంధ్ర యువతీమండలి కౌశల్యాలయం భవనంలో జరుగుతుంది. కేంద్ర మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. సభికులకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు స్వాగతం చెబుతారు. శ్రీయుతులు ఆయ్యదేవర కాళేశ్వరరావు, మూడపాటి హనుమంతరావు గారలు ప్రసంగిస్తారు. ఆచార్య లక్ష్మీరంజనం నివేదిక చదువుతారు. డాక్టరు బి. రామరాజు వందన సమర్పణ చేస్తారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 4: శ్రీ కాచ్చుతిరెడ్డి అధ్యక్షతన శాసన సభా సమావేశం ఇవాళ జరిగింది. విద్యాసంస్థలలో విద్యార్థులను చేర్చుకునే వ్యవహారంపై కొన్ని తీర్మానాలను సమావేశంలో ఆమోదించారని తెలిసింది.

మహాగుజరాత్ రాష్ట్రస్థాపన

ఆందోళన సాగించేందుకు తీర్మానం

నడియాడ్, ఆగస్టు 3: మహాగుజరాత్ రాష్ట్ర స్థాపనకోసం రాజ్యాంగ విహిత విధానాలద్వారానూ, ఆందోళనా పద్ధతులద్వారానూ పోరాటం కొనసాగించేందుకు మహాగుజరాత్ జనతా పరిషత్తు నేడు తీర్మానించింది.

పరిషత్తు ద్వితీయ వార్షిక మహాసభ నేడిక్కడ జరిగింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ అధ్యక్షతన వహించారు. పైన తెల్పిన రెండు మార్గాలలోనూ పోరాటం కొనసాగించాలని పరిషత్తు సాయంసంఘం నిర్ణయించింది. ఆనిర్ణయాన్ని ఆమోదిస్తూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

రాజ్యాంగ విహితంగా జరిగే కార్యక్రమంలో భాగంగా, బొంబాయిశాసన సభలోని పరిషత్తు సభ్యులు ఈసారి ఆ శాసనసభ సమావేశమైనప్పుడు ప్రస్తుతి ద్విభాషా బొంబాయిరాష్ట్రాన్ని ఏకభాషా రాష్ట్రమైన మహాగుజరాత్‌ను ఏర్పాటు చేయటానికి వీలుగా, విధిజారాలని కోరుతూ ప్రతిపాదించాలని తీర్మానంలో పేర్కొన బడింది.

శ్రీ యాగ్నిక్ మాహాసభలో, రాజ్యాంగ విహిత విధానాల ననుసరిస్తామనటంలో పరిషత్తు నిర్వీర్యమైనదనుకోరాదనీ, పూర్తిగా ఆందోళన పద్ధతులనే అనుసరించటానికి ముందు రాజ్యాంగ విహిత విధానాలన్నిటినీ వినియోగించుకోవటానికి ప్రయత్నించటమే ఇందులో వుద్దేశమనీ వక్కాణించారు. పోరాటంలోకి పురికటానికి ముందు దేశీయాంగ మంత్రి చూపించిన, ప్రధానమంత్రి ఆమోదించిన అన్ని మార్గాలనూ ప్రయత్నించి చూడటం అవసరమన్నారు.

మహాగుజరాత్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసేవిషయంలో తమకూ ప్రధాన మంత్రికీ ఇటీవలజరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో ప్రధానమంత్రిచూపిన ధోరణిని శ్రీ యాగ్నిక్ విమర్శించారు. ప్రధాన మంత్రి వ్రాసినవుత్తరాలు నిర్దిష్టమైన, సుస్పష్టమైనవేనని మూడు చిన్నటానికి బదులు అసలుసమస్యను గందరగోళపరిచేందుకే తొడ్డిదారిపని శ్రీ నెహ్రూ అనవసర వివాదాలను లేచిపెట్టడానికి ప్రయత్నించారనీ, అంతేగాక గత ఏప్రిల్ లో దేశీయాంగమంత్రి లోక్‌సభలో ఇచ్చినహామీలనుకూడా చాలా విధాలలేదు పొమ్మన్నారనీ, ఇందువల ప్రధానమంత్రి ఈసమస్యను పరిష్కరించగలరన్న విశ్వాసం గుజరాతీలలో చలించిందనీ శ్రీ యాగ్నిక్ అన్నారు.

ధిల్లీలోని అధికారులు కనక మహాగుజరాత్ ఏర్పాటులోనూ పరిషత్తు ఈసారి ఎన్నికలు జరిగేవరకూ వేచి వుండుటంలోనే అభిప్రాయంలో వుంటే వాటు చాలా పొరపడుతున్నారనీ, మహాగుజరాత్ వెంటనే ఏర్పడాలనీ, తాము ఇక ఎంతమాత్రం ఆగజాలరనీ, తమ ఆందోళన ప్రత్యేకనులు ఆగస్టు 8 తర్వాత బొంబాయి, ధిల్లీలలో వినబడతాయనీ కూడా శ్రీ యాగ్నిక్ అన్నారు.

హైదరాబాదు పారిశుద్ధ్యం

ఉద్యోగులతో మంత్రిచర్చ

హైదరాబాదు, ఆగస్టు 4: హైదరాబాదులో మురికి పేటలను బాగుచేసే పథకం, మురికినీటి కాలవల పథకాలను అమలు జరిపేవిషయమై స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరలు, హైదరాబాదు, సికింద్రాబాదు నగర పాలక సంఘాల కమీషనర్లు శ్రీయుతులు పి. ఎస్. శాస్త్రి, మధురీ గారలతో స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య సమాలోచనలు జరిపారు.

సంబవరంలో దొమ్మీ

16 మందికి గాయాలు 60 గుడిసెలు దగ్ధం:

హైదరాబాదు, ఆగస్టు 4:—కర్నూలు జిల్లా సంబవరంలో 1-వ తేదీన హరిజనులకు - సవరులకు జరిగిన ఘర్షణలో 16 మందికి గాయాలు తగిలాయి. పలుగురికి తీవ్రంగా తగిలాయి. 60 గుడిసెలు తగిలబడ్డాయి. 12 మందిని ఈ సంబంధంలో పోలీసులు అరెస్టు చేశారు. గ్రామంలో పోలీసు కాపలా వుంచారు.

క్రీడారంగ

పారిశ్రామిక వేత్తల సలహా సంఘం ఏర్పాటు

ఆంధ్రసిమెంటు ఫ్యాక్టరీ విస్తరణకు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 4: రాష్ట్రంలోని పారిశ్రామిక సంపద వివరాలు తెల్పి, వాటిని పూర్తిగా వినియోగించే విషయమై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలతో ఒక సలహా సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఆంధ్రా సిమెంటు ఫ్యాక్టరీ 300 టన్నుల విస్తరణ విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహించారు. పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ వి. రామకృష్ణ స్వాగతమిస్తూ 1936 లో ఫ్యాక్టరీ నెలకొల్పిన నాటినుంచి సాధించిన అభివృద్ధిని వివరించారు. మొదట్లో రోజుకు 100 టన్నులు ఉత్పత్తికాగా ఇప్పుడు 600 టన్నులు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. ఆంధ్రలో సిమెంటు ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాలన్నీ సమృద్ధిగా లభిస్తే, ద్వితీయ ప్రణాళికాకాలం ఆఖరుకు ఆంధ్రలో 16 లక్షల టన్నులు ఉత్పత్తి కావలసివున్నదనీ చెప్పారు. ప్రిటన్ లో ఆంధ్ర సిమెంటు ఉత్పత్తి ఖర్చు విషయంలో పోలుస్తూ అక్కడ ఆయ్యే ఖర్చులో కాలుగోవంతు మాత్రమే ఇక్కడ అవుతోందన్నారు. కనుక విదేశీ మార్కెట్లు సంపాదించడం సులభమన్నారు. సమాజ సంపదంతోనూ, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతోనూ, దేశం ఉత్పత్తి చేసే మొత్తం సిమెంటులో సగభాగం ఆంధ్రలోనే ఉత్పత్తికావచ్చునని సూచించారు.

అధ్యక్షత వహించిన శ్రీ వి. వి. గిరి మాట్లాడుతూ సమాజసంపదల పూర్తి వినియోగం జరిగితే వచ్చే పదేళ్ళలోనూ ఇతర రాష్ట్రాలను ఆంధ్ర అధిగమించగలదన్నారు. పారిశ్రామికంగా స్వయంపోషకమై, గ్రామీణులకు పని పొటలు చూపనిదే దేశం ముందుకు పోజాలదన్నారు. ద్వితీయ ప్రణాళికంటిది ఇంకా ఎన్నో మనకు కావలసి వున్నవన్నారు. సిమెంటు ఉత్పత్తి అధికము చేయడంలో ఆంధ్రా సిమెంటు ఫ్యాక్టరీ నిర్వాహకులు చూపుతున్న శ్రద్ధాసక్తులను ప్రశంసించారు. సిమెంటు మార్కెట్ లో మాంద్యం తొలగించాలంటే ప్రభుత్వం తారు రోడ్లకు బదులు సిమెంటురోడ్లు వేయాలనీ, ఇందు మూలముగా విదేశాలనుంచి కూడ దిగుమతి చేసుకోవాల్సిన అవసరము కూడా తప్పుతుందనీ చెప్పారు.

యజమాని - కార్మిక సంబంధాలు ప్రస్తావిస్తూ కార్మికులు తాము కూలీలని చేసే పాత్రమన్న భావం విడనాడితేనే కూడా బాధలుమనీ, ఉత్పత్తికీ, సమాజానికి సేవ చెయ్యడానికీ, తాము కూడా బాధ్యులమనీ గుర్తించ వలసిందిగా కోరారు. ఇందుకు యజమానులు, ప్రభుత్వంకూడా తోడ్పడాలని సూచించారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేయగలిగినంతా చేస్తుందన్నారు. ఎరువులను విరివిగా వాడటంలో ఆంధ్రకు ముఖ్యస్థానం కలదు గనుక ఒక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రానికి నివేదిస్తామని తెలిపారు. బోధన్ లో షుగర్ ప్రింట్ ఫ్యాక్టరీ స్థాపనకు ఒక ప్రతిపాదన కలదన్నారు. భూమికోసం అడుగుతూ, తిడి, తగ్గించేందుకు గ్రామీణులలో వ్యవసాయంపై ఆధార పడిన వారిలో నూరింట 20 మంది అయినా పరిశ్రమలపై తమదృష్టిని మళ్లించాలని సూచించారు.

శ్రీ ధేబర్ తో ఆంధ్ర కాంగ్రెసువారి సమాలోచన

హైదరాబాదు, ఆగస్టు 4: అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ తో సమాలోచనలు జరిపి, ఢిల్లీనుంచి డాక్టరు మర్రి చెన్నారెడ్డి, గోపాలరావు ఎక్బోటే, కల్లూరి చంద్రమౌళిగారలు నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు. శాసనసభ్యులు శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి కాకాని వెంకటరత్నంగారలు కూడా ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు. ఆర్థిక మంత్రితోనూ, ఇతర మంత్రులతోనూ ఈ రాయబారులు సమాలోచనలు జరిపారు.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, ఆగస్టు 4: మహారాజ్ మహాజన్ దంపతులు నిన్న రాజభవనానికి వచ్చారు.

రాజా ధరాజ్ గిరీ కోటాలోని గ్యాన్‌భాగ్ లో సెయింట్ జాన్ అంబులెన్సు హోమ్ నర్సింగ్ తరగతులకు శ్రీమతి లలితా సర్దార్ ప్రారంభోత్సవం చేశారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి నివాసానికి గవర్నర్ దంపతులు వెళ్లివచ్చారు.

భారత్ స్కౌట్సూ, గైడ్స్ కార్యసంఘం కార్యవర్గం సమావేశానికి గవర్నర్ అధ్యక్షత వహించారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి రాజభవనంనుంచి సికింద్రాబాదుకు వెళ్ళారు.

వ్యవసాయ పరిశోధన

ఉచిత విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: వ్యవసాయ శాస్త్రం మొదలైన అనుషంగిక శాఖలలో పట్టభద్రానంతర శిక్షణ నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి నెలకు 200 రూపాయలకు సీనియరు విద్యార్థి వేతనాలు ఇరవై నాలుగు, నెలకు 150 రూపాయలు జూనియరు విద్యార్థి వేతనాలు 26 మంజూరు చేస్తోంది.

జూనియరు విద్యార్థి వేతనాలు ఎమ్. ఎస్ సి., ఎమ్. ఎస్ సి. (వ్యవసాయం) పట్టాలకోసం చదివే పట్టభద్రులకొరకు ఉద్దేశించారు. సీనియరు విద్యార్థి వేతనాలు పి. హెచ్. డి. డిగ్రీ కోసం పరిశోధన సాగించే విద్యార్థుల నిమిత్తం ఉద్దేశించారు. విద్యార్థి వేతనాలు మామూలుగా రెండు ఏళ్లపాటు మంజూరు చేస్తారు. ప్రత్యేక సందర్భాలలో అదనంగా మరో సంవత్సరంపాటు మంజూరు చేయవచ్చును. పరిశోధకులు తాము ఏ విశ్వవిద్యాలయం లేదా ఏ సంస్థలలో పనిచేయాలో ఆ వేది వ్యవసాయ పరిశోధనా మండలితో సంప్రతించి నిర్ణయించవలసి ఉంటుంది.

విద్యార్థి వేతనాలకు సంబంధించిన యితర వివరాలను, దరఖాస్తు ఫారాలను, కార్యదర్శి, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, క్వీన్ విక్టోరియా రోడ్డు, న్యూఢిల్లీకిగాని రాష్ట్రాల వ్యవసాయశాఖ డైరెక్టరుకుగాని, విశ్వవిద్యాలయాల రిజిస్ట్రారుకుగాని, వ్యవసాయ కళాశాలల ప్రిన్సిపాలులకుగాని వ్రాసి తెప్పించుకోవచ్చును.

జెట్ విమాన పతనం

శ్రీ పాయ్ అల్లుని మృతి

హైదరాబాదు, ఆగస్టు 5: భారత వైమానికదళానికి చెందిన ఒక వాంపైర్ జెట్ విమానం నిన్న ఉదయం హిమయత్ సాగరంవద్ద కూలి ఫ్లయిట్ లెఫ్టినెంట్ నందా, సార్జంట్ జానీ చనిపోయారు.

శ్రీ నందా, ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సి. పాయ్ కి అల్లుడు.

శ్రీ నందా దేహాన్ని పాయంత్రానికి శ్రీ పాయ్ ఇంటికి తెచ్చి ఆ తర్వాత కె. ఇ. యం. ఆసుపత్రిలో ఉంచారు. గవర్నరు శ్రీ భీంసేన్ సచార్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, వుద్యోగులు శ్రీ పాయ్ ఇంటికి వచ్చి పరామర్శించి వెళ్లారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి బెజవాడ నుంచి సంతాప సందేశాన్ని పంపించారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 5:

వెండి 100 తులాలు	రు	183-6-0
బంగారం తులం	రు	105-2-0
పసరసు	రు	71-0-0

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇటీవల తన వివాహపు 42 వ వార్షికోత్సవం జరుపుకున్నారు— వారి భార్య, కొడుకు కోడలు, మనమలు మనమరాళ్లు.

పాల్ స్టీవెన్‌బర్గ్—అమెరికాలో ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు— బ్రసెల్స్‌లో జరుగుతున్న సంతలో ప్రదర్శించడానికి తాను వేసిన కొన్ని వ్యంగ్య చిత్రాలను చూస్తున్నాడు.

సౌకర్యంగా మూడవ తరగతి ప్రయాణం

ఇప్పట్లో సాధ్యంకాదని జగ్‌జీవన్ రాం వెల్లడి

మద్రాస్, ఆగస్టు 5: సౌకర్యంగా మూడవతరగతిలో ప్రయాణం చేసే అవకాశాలు ద్వితీయ ప్రణాళికా కాలంలో మృగ్యమని భారత రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం నిష్కర్షగా తెలియజేశారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న సాయంత్రము దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయంవద్ద పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తిరుగు ప్రయాణాలకు ఫార్టీ ముదరాలాంటి ప్రయాణ సౌకర్యాలు ఎల్లకాలము ఇస్తూవుండటం తమకు ఇష్టంలేదని చెప్పారు. ఇకముందు ఇల్లాంటి సౌకర్యాలు వుండవనీ అయితే కొండలకు వెళ్ళేందుకు ఇస్తున్న సౌకర్యాలలో కోతవిధిమ వుండదన్నారు.

చిన్నమార్గాలలో రద్దీని తగ్గించటానికి ప్రయత్నం జరుగుతోందనీ అయితే ఆకృషి ప్రయాణీకుల పెరుగుదలకు అనుగుణముగా లేదని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు.

విదేశీ వినిమయం ఇబ్బంది దృష్ట్యా రెలు పెట్టెల నిర్మాణ కర్మాగారంలో రెండు షిఫ్టులుగా పనిచేసే ప్రతిపాదనను ప్రస్తుతానికి ఆపివేయవలసి వచ్చిందని రైల్వేలమంత్రి తెలియజేశారు.

మూడవతరగతి ప్రయాణీకులను ఎక్కువగా చెరవేసేందుకు వీలుగా కొన్ని మార్గాలలో వాతానుకూల పెట్టెలను రద్దుచేశారనీ ఫలహారం పెట్టెలను తీసివేశారనీ చెప్పి పెట్టెలు ఎక్కువగా అందివగాని ఈ సమస్య పరిష్కారం కాదని చెప్పారు.

"రైల్వేలు జాతిసొత్తు. నా బాటా నేను తీసుకుంటున్నాను" అని పరుషుల మీద చర్యాన్ని కోసి తీసుకొనివెళ్ళిన ఒక పెద్దమనిషి వ్రాశారనీ, ఇల్లాంటి దొంగతనాలు కలకత్తా ప్రాంతంలో ఎక్కువగా వున్నాయని మంత్రి చెప్పారు. రోజులో ఏతుణం తీసుకున్నా సుమారు 60 లక్షలమంది (అంటే బొంబాయి, ఢిల్లీ నగరాల జనాభా అంత) రైళ్ళలో ప్రయాణం చేస్తూవుంటారనీ, సంవత్సరానికి 66 లక్షలమంది రైల్వే ఉద్యోగులు ప్రయాణం చేస్తూవున్నారని రైల్వేల మంత్రి తెలియజేశారు.

తాంబరం విల్లుపురం రైలుమార్గాన్ని విద్యుద్శక్తి మార్గంగా మార్చే కార్యక్రమంలో సూర్పు ఏమీలేదని కూడా శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు.

కోరికలు నెరవేరకపోతే ప్రత్యక్షచర్య

ప్రభుత్వ ఉపాధ్యాయుల హెచ్చరిక

హైదరాబాదు, ఆగస్టు 4: తమ కోరికలను ఈనెల 16 వ తేదీనాటికి ప్రభుత్వం నెరవేర్చకపోతే ప్రత్యక్షచర్యను ప్రారంభిస్తామని నిన్నటి సమావేశంలో హైదరాబాదు ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ కేంద్ర కార్యాచరణసంఘం హెచ్చరిక చేసింది.

ప్రత్యక్ష చర్యను ఏ తేదీనుంచీ ప్రారంభించేది ఈ నెల 17 వ గానీ ఆ తరువాతగానీ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ కేంద్ర కార్యాచరణ సంఘం నిర్ణయిస్తుంది.

ప్రత్యక్ష చర్య ప్రారంభించాలన్న సంకల్పాన్ని ఏప్రిల్ 17 వ లోగడ విరమించారు. ఆ తరువాత ఉపాధ్యాయుల తరపున 18 కోరికలను తెలియజేసే విజ్ఞప్తిని సమర్పించారు. అప్పటినుంచీ జరిగిన పరిణామాలన్నింటిని పరిశీలించి ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను నెరవేర్చడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న జాగుపు నిన్నటి తీర్మానంలో విచారం, ఆందోళన ప్రకటించారు.

తుది నిర్ణయమేమో ఇంతవరకూ తమకు తెలియజేయనందున వేతన విచారణ సంఘం వాగ్దానాలవల కలిగిన ఆశలన్నీ నిరాశలయినవని తీర్మానంలో వివరించారు.

తెలంగాణా ప్రాంతంలోని ఉపాధ్యాయులకు ప్రమోషనను ఇచ్చే వ్యవహారాన్ని వాయిదా వేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఏర్పడే ఉపాధ్యాయుల ఖాళీలలో ఆంధ్రప్రాంత వేతనాల శ్రేణితో ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వీటన్నింటినీ ఉపాధ్యాయుల కోరికలను నెరవేర్చడం ప్రభుత్వానికి ఇష్టంగా లేదన్న నిరాశకు రావలసి వచ్చినదనికూడా తీర్మానంలో వివరించారు. సమావేశానికి శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు.

అంతరిక్ష విజయం వల్ల వచ్చే సమస్యలు

సమితి, ఆగస్టు 4:— అంతరిక్షవిజయము. మారణాయుధాల సృష్టి—వీటివల్ల ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించే సందర్భంలో సమితి వ్యవస్థను వాడుకోవడం అవసరం అని కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షోల్ తమ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న సాయంత్రము దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయంవద్ద పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తిరుగు ప్రయాణాలకు ఫార్టీ ముదరాలాంటి ప్రయాణ సౌకర్యాలు ఎల్లకాలము ఇస్తూవుండటం తమకు ఇష్టంలేదని చెప్పారు. ఇకముందు ఇల్లాంటి సౌకర్యాలు వుండవనీ అయితే కొండలకు వెళ్ళేందుకు ఇస్తున్న సౌకర్యాలలో కోతవిధిమ వుండదన్నారు.

చిన్నమార్గాలలో రద్దీని తగ్గించటానికి ప్రయత్నం జరుగుతోందనీ అయితే ఆకృషి ప్రయాణీకుల పెరుగుదలకు అనుగుణముగా లేదని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు.

విదేశీ వినిమయం ఇబ్బంది దృష్ట్యా రెలు పెట్టెల నిర్మాణ కర్మాగారంలో రెండు షిఫ్టులుగా పనిచేసే ప్రతిపాదనను ప్రస్తుతానికి ఆపివేయవలసి వచ్చిందని రైల్వేలమంత్రి తెలియజేశారు.

మూడవతరగతి ప్రయాణీకులను ఎక్కువగా చెరవేసేందుకు వీలుగా కొన్ని మార్గాలలో వాతానుకూల పెట్టెలను రద్దుచేశారనీ ఫలహారం పెట్టెలను తీసివేశారనీ చెప్పి పెట్టెలు ఎక్కువగా అందివగాని ఈ సమస్య పరిష్కారం కాదని చెప్పారు.

"రైల్వేలు జాతిసొత్తు. నా బాటా నేను తీసుకుంటున్నాను" అని పరుషుల మీద చర్యాన్ని కోసి తీసుకొనివెళ్ళిన ఒక పెద్దమనిషి వ్రాశారనీ, ఇల్లాంటి దొంగతనాలు కలకత్తా ప్రాంతంలో ఎక్కువగా వున్నాయని మంత్రి చెప్పారు. రోజులో ఏతుణం తీసుకున్నా సుమారు 60 లక్షలమంది (అంటే బొంబాయి, ఢిల్లీ నగరాల జనాభా అంత) రైళ్ళలో ప్రయాణం చేస్తూవుంటారనీ, సంవత్సరానికి 66 లక్షలమంది రైల్వే ఉద్యోగులు ప్రయాణం చేస్తూవున్నారని రైల్వేల మంత్రి తెలియజేశారు.

తాంబరం విల్లుపురం రైలుమార్గాన్ని విద్యుద్శక్తి మార్గంగా మార్చే కార్యక్రమంలో సూర్పు ఏమీలేదని కూడా శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు.

సాంఘిక సేవాసంఘ సమావేశం

టోకియోసదస్సుకు ప్రతినిధులు

హైదరాబాదు, ఆగస్టు 2: భారత సాంఘిక సేవాసంఘ కేంద్ర కార్యనిర్వాహకవర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమై నవంబరు 30 నుంచి డిసెంబరు 6 వ తేదీ వరకు టోకియోలో జరిగే అంతర్జాతీయ సాంఘిక సేవా సమావేశానికి ప్రతినిధివర్గాన్ని పంపడానికి నిర్ణయించారు. కేంద్ర కార్యనిర్వాహకవర్గ సమావేశానికి ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహించారు.

టోకియో మహాసభలో పాల్గొనే ప్రతినిధివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, అనధికార సాంఘిక సేవాసంస్థల ప్రతినిధులు మొత్తం 25 మంది ఉంటారు.

టోకియో మహాసభ సందర్భంలో ఏర్పాటుచేసే ప్రదర్శనంలో కూడా కార్యవర్గం నిర్ణయించింది. ఆ ప్రదర్శనంలో ఒక 'స్టాల్' ఏర్పాటుచేస్తారు.

మహాసభలో "ఆసియాలో స్త్రీలకు ఉన్న ప్రతిపత్తి" పరిశీలించడానికి ఒక గోష్ఠి ఏర్పాటుచేసే బాధ్యత భారత సంఘానికి అప్పగించారు. మహాసభకు ఉపాధ్యక్షుడుగా డాక్టర్ జీవరాజ్ మెహతా ఎన్నికైనారు. "జాతీయ సంఘాల సంబంధాలను పరిశీలించే అంతర్జాతీయ మహాసభ ఉపసంఘ సమావేశాలకు డాక్టర్ మెహతా అధ్యక్షత వహిస్తారు.

సాంఘికావసరాలు తీర్చడానికి సాధనసంపద సమకూర్చే మార్గాలు అన్వేషించడం ఈ అంతర్జాతీయ మహాసభ ప్రధాన లక్ష్యం. జాతీయ ప్రణాళికలకు అనుగుణంగా భారతదేశ అవసరాలు తీర్చటానికి ఉన్న సాధనసంపద వినియోగించడంలో ప్రాధాన్యాలు నిర్ణయించడంలో గడించిన అనుభవం గురించి ప్రణాళికాసంఘ అధికారి ఒకరు మహాసభ బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తారు.

భారతీయసంస్కృతి

వెంకటావధాని ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 4: 'నన్నయ్య, తిక్కన్న, పాఠకులు, సంస్కృతి గ్రంథాలను, అనువాదం చేయటంవల్ల నేటికీ మనలో భారతీయ సంస్కృతి నిలచి ఉండగలిగినది.' అని డాక్టరు దివాకర్ల వెంకటావధాని, సర్ విలియమ్ బాలెన్ ఉన్నతి పాఠశాల హిందీ సమితి ప్రారంభోత్సవంలో చెప్పారు. సమితి కార్యదర్శి శ్రీ కె. వి. సింగరాచార్యులు స్వాగతమిచ్చారు. శ్రీ డబ్లియు. సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

డాక్టర్ అవధాని, తెలుగు కవులు పురాణాలలోను, కావ్యాలలోను, అనువదించేటప్పుడు, ఔచిత్యమును, కావ్యశిల్పాన్నీ, గమనించి, చక్కగా రచించారనీ, అవసరమైనచోట్ల మూలాన్ని మార్చు చేశారనీ, దృష్టాంతములతో నిరూపించారు.

శ్రీ వి. వి. సుబ్బారావు మాట్లాడగా, బి. ప్రసాదంగారు అభినందనలు తెలిపారు.

అనంతపురంజిల్లాలో కొటకపరిస్థితి

అనంతపురం, ఆగస్టు 2: జిల్లాప్రణాళికాసంఘ సమావేశం నిన్న సాయంకాలం జిలాకలెక్టరు శ్రీ జయసింహ అధ్యక్షతన జరిగింది.

వర్షాభావంవల్ల జిలాలో ధాన్యము, పశుగ్రాసం, నీరు, కరతి ఎద్దడి ప్రజలు, పశువులు అనుభవిస్తున్న బాధలు సభ్యుల తీవ్ర ఆందోళనకు కారణమై, ప్రభుత్వం ఈ మండలాన్ని క్షామప్రాంతంగా నిర్ణయించి, క్షామనివారణపనులు ప్రారంభించి కూలీలకు పనులు చూపవలెననీ, దాక్షిణ్యం, గడిడిలాలు, ప్రాంభించవలెననీ, కోరుతూ తీర్మానించారు.

శ్రీ కె. వి. వేమారెడి గడచిన సంవత్సరంకూడా ఈ జిల్లా క్షామానికి గురియై మూడువందల గ్రామాలకు ప్రభుత్వం కిస్తుబందీ ఇచ్చివచనీ ఈ సంవత్సరం పరిస్థితి ఇంకా తీవ్రంగా నున్నదనీ, అధికారులు ఉపేక్ష చేయక సత్వరచర్య తీసుకోవాలనీ, కోరారు.

వెంటనే ధాన్యం, గడి తెప్పించి కాపాడవలెనని శ్రీ సుబ్బరావు సూచించారు.

శ్రీయుతులు టి. రామచంద్రారెడ్డి, ఎ. చింతంబరరెడ్డి యథార్థపరిస్థితులు వెంటనే ప్రభుత్వదృష్టికి తెచ్చి సహాయం లభింపచేయవలసినదిగా జిల్లా అధికారులను కోరారు.

జిల్లాకలెక్టరు శ్రీ జయసింహ వెంటనే తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కాంగ్రెసు సంఘమును, రైతు సంఘ ప్రతినిధులను అదేవిధముగ తీర్మానంచేసి వెంటనే క్షామనివారణ కార్యక్రమానికి పూనుకోవలెనని ప్రభుత్వమును అభ్యర్థించారు.

పెద్ద పసపులలో మాధ్యమిక పాఠశాల

శ్రీ కుండా రామయ్యచే ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు, ఆగస్టు 2: పెద పసపుల గ్రామస్థులు విరాళాలు సేకరించి, సమాజాభివృద్ధిశాఖ సహకారంతో నెలకొల్పుతున్న మాధ్యమిక పాఠశాలకు ఇటీవల శాసనసభ్యుడు శ్రీ కుండా రామయ్య ప్రారంభోత్సవం జరిపి, సభకు అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవానికిముందు పాఠశాలకు రు 10 వేలు విరాళం ఇచ్చిన శ్రీ సుబ్బదాసును, ఒక గదికట్టించి ఇచ్చిన శ్రీ టి. వెంకట సుబ్బారెడ్డినీ అలంకరించిన బండిపై కూర్చోబెట్టి ఊరేగించారు.

సభాధ్యక్షునగు, ప్రారంభోపన్యాసకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ తిరిమెల నాగిరెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎరికలరెడ్డి స్వాగతము చెప్పారు. శ్రీ శెటిపల్లి సంజీవిడ్డి శ్రీ సుబ్బదాసుకు సన్మానపత్రం సమర్పించారు. పాఠశాలపాలకవర్గ కార్యదర్శి శ్రీ ఎన్. కొండయ్య కార్యదర్శి నివేదికను అందజేశారు.

5000 లకు పైగా జనాభా కలిగిన ఈ గ్రామములో కనీసం మాధ్యమిక పాఠశాల అయినా లేని కొరతి ఈనాడు తీరిందనీ, కమ్యూనిస్టు కార్యకర్తలు, ఇతర యువకులు పాటుపడి పాఠశాలను ఏర్పాటు చేశారనీ, శ్రీ సుబ్బదాసు సమయోచిత జాత్యౌదార్యము, శ్రీ వెంకట సుబ్బారెడ్డి త్యాగశీలత, గ్రామస్థుల సహాయం, సమాజాభివృద్ధి శాఖసహకారంతో ఎన్నో చిక్కులను అధిగమించటం జరిగిందీ వివరించారు.

శ్రీ తిరిమెల నాగిరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు: "సుబ్బదాసు పాఠశాలకు ఇచ్చిన విరాళం ఆయన గొప్పతనాన్ని చాటుతోంది. వివేకానందుడు నెలకొల్పిన రామకృష్ణమఠం అనేక ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తోంది. కమ్యూనిస్టులు, కమ్యూనిస్తేతరులు, గ్రామములోని వివిధ వర్గాలకు చెందినవారు కలిసి పనిచేయడంవల్లనే ఈ నిర్మాణము సాధ్యమైంది. దేశ పునర్నిర్మాణానికి కూడా ఇదే సరియైన మార్గం. రాజకీయ విభేదాలవల్ల గ్రామాభ్యుదయం కోసం, కలసి కృషి చెయలేని పారీలు ఎన్నటికీ బలపడవు. డబ్బు లేకపోతే భవనాలు మానుకుని, పిల్లలకుగుడిసెలలో నైనా చదువుచెప్పించుకుంటాం. కాని బోధనా పరికరాలు లేకపోతే విద్యాభ్యాసానికి సరియైన పుస్తకాలు చేయలేము. పాఠశాల పాలకవర్గం ఈ విషయంలో శ్రద్ధవహించాలి. ఉపాధ్యాయులకు మంచి ఇంటివసతులు కల్పించి, గ్రామజీవన మంటే విసుగు వచ్చి వెళ్ళిపోకుండా చూడాలి; ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చిన వారందరికీ ధన్యవాదాలు అర్పిస్తున్నాను."

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. శివరామిరెడ్డి, ప్రొద్దుటూరు తాలూకా శాసనసభ్యుడు శ్రీ ఆర్. చంద్రప్ప బులరెడ్డి, జమ్మలమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వరదారెడ్డి, అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ శ్రీనివాసాచారకూడా మాట్లాడారు.

ఎయిడెడ్ పాఠశాల మేనేజరు శ్రీ కొండారెడ్డి ప్రారంభోత్సవానికి వచ్చిన అధికారులకు, ఉపాధ్యాయులకు, ప్రజాప్రతినిధులకు, ఇతర పెద్దలకు, అభివందనాలను తెల్పుతూ, శ్రీయుతులు సుబ్బదాసు, వెంకటసుబ్బారెడ్డి, గారలను కొనియాడారు. సభాధ్యక్షులు ప్రసంగిస్తూ, ఉన్న అవకాశాలను చక్కగా ఉపయోగించి, గ్రామస్థులను పాఠశాల ఏర్పాటుకు ప్రోత్సహించిన శ్రీ వై. ఈశ్వరరెడ్డిని అభినందించారు. శ్రీమతులు బాణా ఈశ్వరమ్మ, పోచిరెడ్డిగారి నాగమ్మ, పాఠశాలకు ఒక్కొక్కటి చొప్పున నిర్మించి ఇవ్వగలమని వాగ్దానం చేశారు.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం

శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 4: ఆగస్టు మొదటి వారాన్ని కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్చువారంగా రాష్ట్రం అంతటా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడికిలి రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల జరిగిన జిల్లాకాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆగస్టు మొదటి వారాన్ని ప్రాథమిక సభ్యులను చేర్చువారంగా పరిగణించాలనీ, ఈ వారంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోను ప్రాథమిక సభ్యులను చేర్పించాలనీ చేసిన నిర్ణయాన్ని శ్రీ రంగారెడ్డి గుర్తుచేశారు.

హిందీ ప్రచారాన్ని ఎవరూ ఆపలేరు

ధర్మవరంసభలో ఆంజనేయశర్మ వివరణ

ధర్మవరం, ఆగస్టు 1: నిన్న పాయంత్రం జరుగుతున్న శ్రీ పాఠశాలాధిపతుల సంఘంలో హిందీ ప్రచారమండలి యాజమాన్యాన హిందీ భాషాభిమానుల సమావేశం జరిగింది. శ్రీ కె. శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించారు. మండలి కార్యదర్శి శ్రీ సి. సుబ్బారెడ్డి స్వాగతమిచ్చారు. సహాయకార్యదర్శి శ్రీ టి. వెంకటరాయుడు మండలి నివేదిక సమర్పించారు. రాబోవు హిందీ ప్రచారసభవారి హిందీపరీక్షలలో 75 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. దక్షిణ ఆంధ్రమండల హిందీఅధికారైనదు శ్రీ సి. అప్పన్నశాస్త్రి హిందీ ప్రచారమండలుల కర్తవ్యమును గురించి, విద్యార్థులు హిందీ నేర్చుకొనవలసిన అవసరమునుగూర్చి, విపులముగా ముచ్చటించారు. దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర, కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ భారతరాజ్యాంగంలో హిందీకి ఎటువంటి సానుకూలతనిచ్చారో వివరిస్తూ భారతదేశమందలి 14 జాతీయభాషల సహకారంతో హిందీ రూపొందగలదన్నారు. 40 సంవత్సరాలుగా హిందీ ఉద్యమాన్ని దక్షిణదేశంలో వ్యాపింపజేసి లక్షలకొలది విద్యార్థులను తయారుచేసి నప్పటికీ స్వాతంత్ర్యం సంపాదించిన 10 సంవత్సరాల తరువాతి ఇంగ్లీషు రాజభాషకావాలని వాదించటం ఉచితం కాదన్నారు. హిందీ ప్రచారోద్యమాన్ని ఆపడం శక్యంగాదని సూచించారు. దేశైక్యతకు హిందీప్రచారం ముఖ్యమైన అంగమన్నారు.

హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు శ్రీ కాశీరావు ప్రసంగించిన తరువాతి శ్రీ కె. నారాయణప్ప వందనములర్పించారు.

పాదుపు ఉద్యమం

కొత్త సలహాసంఘం

హైదరాబాదు, ఆగస్టు 4: రాష్ట్ర పాదుపు ఉద్యమ సలహాసంఘాన్ని పునర్వ్యవస్థీకరించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఇకమీదట ఈ సంఘాన్ని 'జాతీయ పాదుపు ఉద్యమ రాష్ట్రీయ సలహాసంఘం, ఆంధ్రప్రదేశ్, (1958-59 సంవత్సరానికి) అని వ్యవహరిస్తారు.

ఇందులో ఈ దిగువవారు వుంటారు: అధికారపక్షీయులు: ముఖ్యమంత్రి (చైర్మన్) ఆర్థికమంత్రి (వైస్ చైర్మన్) ఆర్థికశాఖ కార్యదర్శి, పానింగు, అభివృద్ధిశాఖ కార్యదర్శి-అభివృద్ధిశాఖ అదనపు కమీషనరు, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి స్వల్పమొత్తాల పాదుపు ఉద్యమ డైరెక్టరు, తంతి తపాలాశాఖ డైరెక్టరు (హైదరాబాదు) సమాచార ప్రజాసంబంధాల డైరెక్టరు, విద్యాశాఖ డైరెక్టరు, స్థానిక పరిపాలన ఇన్‌స్పెక్టర్ జనరల్, సహకార సంఘాల అదనపు రిజిస్ట్రారు, కార్మికశాఖ కమీషనర

గంటల పంచాంగం

నిలంబనామ సం॥ అధిక శ్రావణ బ॥ షష్ఠి 1958 సం॥ ఆగస్టు 6 బుధవారం

బ॥ షష్ఠి 7-58 అశ్విని పూర్తి సూర్యోదయం 2-29 అస్తమయం 4-17 కు.

బ॥ సప్తమి ఆగస్టు 7 గురువారం సూ॥ సప్తమి 10-10 అశ్విని 7-0 సూర్యోదయం 17-44 అస్తమయం 19-81 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యొకరుండిన
పరవశ యత్రియను తన మగంబున కగు దా
నా అతనవని పీయకునిన్
మరాయణము తరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

నిలంబనామ సం॥ అధిక శ్రావణ బ॥ షష్ఠి

బుధవారం

ఆరబ్ రాజ్యాలపట్ల పశ్చిమదేశాల వైఖరి

లెబనాన్ కొత్త అధ్యక్షుడు జనరల్ చీహాబ్ లెబనాన్ భూభాగంనుంచి విదేశీ సేనల పూర్తి ఉపసంహరణను సాధించడం జాతీయ లక్ష్యాల్లో ఒకటి అని చెప్పారు. కొత్త అధ్యక్షుడు ఇంకా అధికారాన్ని స్వీకరింపలేదు గనుక, అమెరికా ప్రభుత్వం జనరల్ చీహాబ్ విజ్ఞప్తిని పాటించి సేనలను ఉపసంహరింపకపోవచ్చును. పశ్చిమాసియా సమస్యల సత్వర పరిష్కారానికి లెబనాన్, జోర్డాను నుంచి విదేశీసేనల ఉపసంహరణ వెంటనే పూర్తి కావాలి. అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి ఇరాక్‌లో ఏర్పడిన కొత్తప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి సంయుక్త ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను కలుసుకున్నారు. పశ్చిమరాజ్యాలపట్ల ఈ దేశాలు అనుసరింపనున్న విధానాలు ఇదివరకే స్పష్టమైనవి. సంయుక్త ఆరబ్ రిపబ్లిక్‌తో అమెరికా సంబంధాలు ఈ నాటికీ తృప్తికరంగాలేవు. సూయజ్ సంఘటనల సందర్భములో శ్రీ ఐసెన్‌హోవర్ అనుసరించిన విధానం ఫలితంగా ఆరబ్ రాజ్యాల్లో అమెరికాపట్ల అనుకూలభావం కలిగింది. అయితే సిరియా, ఈజిప్టు కలిసి సంయుక్త ఆరబ్ రిపబ్లిక్‌గా ఏర్పడినప్పట్నుంచీ అమెరికా వైఖరిలో మార్పు ప్రారంభమైంది. పశ్చిమాసియాలో శ్రీ నాసర్ ప్రాపకం వృద్ధి అయితే పశ్చిమ రాజ్యాల అపేక్షలకు అంతరాయం ఏర్పడుతుందనే అనుమానం పశ్చిమ రాజ్యాలకు, అమెరికాకు కలిగింది.

కొత్త అధ్యక్షుని ఎన్నిక జరిగి వారంరోజులు అయినప్పటికీనీ లెబనాన్‌నుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ కార్యక్రమం ప్రారంభం కాలేదు. కాగా ఈ వారంలో మరికొన్ని అమెరికన్ సేనలు లెబనాన్‌లో దిగినవి. నూతన ప్రభుత్వం కోరేవరకూ సేనల ఉపసంహరణజరుగదని అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టం చేశారు. కొత్త అధ్యక్షుని ఎన్నిక పూర్తి కాగానే సేనలను ఉపసంహరింపదలచినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించినది. ఇప్పటి విధానం మొదటి ప్రకటనకు విరుద్ధంగా వున్నది. పెనుకటి అధ్యక్షుని అధ్యర్థనను పురస్కరించుకుని అమెరికా లెబనాన్‌కు సేనలను పంపియుండవచ్చును. కనుక సేనల ఉపసంహరణను లాంఛనంగా లెబనాన్ కొత్త ప్రభుత్వం కోరాలని అమెరికా అధ్యక్షుడు భావించడం సహజమే. సేనలను ఉపసంహరించడం మించి అమెరికా ప్రభుత్వం చేయగల్గింది కూడా ఏమీలేదు.

ఆరబ్ రాజ్యాల్లో అమెరికా అన్నా, పశ్చిమ రాజ్యాలన్నా అనుకూలభావం లేకపోవడానికి ప్రధాన కారణం పశ్చిమ రాజ్యాల సందేహాలే. ఆరబ్ రాజ్యాలను విశ్వసింపక ఆరబ్ రాజ్యాల విధానాలను ఊహించి, ఏమో ప్రమాదాలు ఏర్పడనున్నవనే భావంతో పశ్చిమ రాజ్యాలు ప్రవర్తిస్తూ వున్నందువల్ల ఆరబ్ రాజ్యాలకుపశ్చిమ దేశాల నిజాయితీలో విశ్వాసం లేకుండా పోయినవి. ఆరబ్ రాజ్యాల అధిపతులతో అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి జరుపుతున్న సంప్రతింపులు ఫలితంగా ఒకరియందొకరికి విశ్వాసం ఏర్పడగలదని ఆశించుచున్నాము. ఇప్పటి అనుమానాలు తొలగి, అవిశ్వాసం పోయేవరకూ పశ్చిమాసియా సమస్యల శాశ్వత పరిష్కారం సాధ్యంగాదు. రాజ్యాధిపతుల సమావేశాలు పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడానికి అంతగా తోడ్పడకపోవచ్చును.

పశ్చిమ రాజ్యాలు సహకరించే పక్షంలో, ఆరాజ్యాలతో సహకరించడానికి, స్నేహసంబంధాలను పెంపొందించుకొనడానికి ఇరాక్, సంయుక్త ఆరబ్ రిపబ్లికులు సిద్ధంగానే వున్నవి. ఈ విషయాన్ని శ్రీ నాసర్, ఇరాక్ రిపబ్లిక్ ప్రధానమంత్రి ఇటీవల కూడా స్పష్టంచేశారు. బ్రిటన్, అమెరికాలు ఆరబ్ రాజ్యాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకొనడానికి త్రికరణశుద్ధిగా కృషిచేయడం అవసరం. ఈ కృషి ఫలించితే, పశ్చిమాసియాలో రష్యా ప్రాపకం సంపాదింప లేదు.

ఆంధ్ర-కేరళ బియ్యం వ్యాపారం

విచారణల్లో పురికొందరి సాక్ష్యం

ఎర్నాకుళం ఆగస్టు 4: నిరుటి ఆగస్టు-సెప్టెంబరు నెలల్లో ఆంధ్రనుండి కేరళ ప్రభుత్వం ఖరీదుచేసిన బియ్యం గూర్చి న్యా॥ పి. టి. రామన్ ముందు జరుగుతున్న విచారణలో ఆల్వే కొచ్చిన్‌లోని బియ్యం టోకు వ్యాపారస్థులు శ్రీయుతులు యం. కె. మత్తై, వి. శ్రీనివాసపై సాక్ష్యం ఇచ్చారు.

శ్రీమత్తైగము సాక్ష్యంలో తాము తెప్పించిన బియ్యంలో సూటికి 95 వంతులను కేరళకు కొనుగోలుదారులు అందులో ముఖ్యంగా ఆంధ్ర, తంజావూరులనుండి తెప్పించామనీ ధరలు హెచ్చుగా వున్నందున గత ఆగస్టులో ఆంధ్రనుండి బియ్యం తెప్పించలేదని చెప్పారు. కేరళలో బంగారు పన్నెగల 'గరికె' బియ్యాన్ని వాడుతారనీ దాని ఖరీదు ఎక్కువ అని కూడా తెలియజేశారు. శ్రీ టి. శ్రీరాములు, పి. సూర్యనారాయణ అనేవారు బియ్యం వ్యాపారస్థులనే సంగతి తమకు తెలియదన్నారు. ఆంధ్రలో బియ్యం వ్యాపారమునకు ప్రమేయం తినిఖీలుపుండనని కూడా తాము విన లేదన్నారు.

శ్రీ వి. శ్రీనివాసరావు సాక్ష్యం ఇస్తూ గత ఆగస్టు సెప్టెంబరు నెలల్లో ఆంధ్రలో బియ్యం ధరలు గూర్చి మూడుపుత్తిరాలుకొన్ని టెలిగ్రాములు వచ్చాయనీ చెప్పారు. దాళవా బియ్యానికి గిరాకీ లేనందున నాణ్యమైన గరికె బియ్యాన్ని మాత్రం తెప్పించామని చెప్పారు. ఆగస్టు 16 న బస్తా ఒక టింటికి రు 87.8-0 చొప్పున గరికె బియ్యం ఖరీదు చెసినట్లు తెలియజేశారు. అంతటితో విచారణ మధ్యాహ్నానికి వాయిదా పడింది.

ఆయుర్వేద వైద్య విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: ఆయుర్వేద వైద్య విధానంలో ఇంతవరకు జరిగిన పనిని విమర్శించి మదింపు చేయటానికి గాను భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్జరీ ప్రపీణుడు డా॥ కె. యన్. ఉదుపా దీనికి అధ్యక్షుడు. త్రివేండ్రం ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో పరిశోధనాచార్యుడు డా॥ కలాది పరమేశ్వరన్ మరొక సభ్యుడుగనూ, ఆరోగ్యమంత్రిత్వంలో అండర్ సెక్రటరీ శ్రీ ఆర్. వర సంహ్యం కార్యదర్శిగనూ వున్నారు.

ఈ సంఘం ఆయుర్వేద సంస్థల పాయిని పెంచే విషయంకూడా పరిశీలిస్తారు. మూడు నెలల్లో నివేదికను అందజేయాలని ఈ సంఘాన్ని కోరారు.

సాయుధ తిరుగుబాటులకు ఫలితం-జ్వాలాతోరణం

ఆరబ్ ప్రపంచంలో ఆరుఏళ్ల కిందట మొదలైన విప్లవం-ఈజిప్టునుంచి ఇరాక్ వరకూ

[ఒక పత్రికావిలేఖరి]

ఆ రోజుల్లో నాటిమాట. "ఆసియాంత్రమే ఒక కొత్త మంత్రివర్గాన్ని ప్రతిష్ఠించాము." ఒకమంత్రి వర్గాన్ని తోసి రాజని, ఏరాజకీయ కల్లోలమూ సంధి లేదనుకుండా, ఈ మంత్రివర్గం ఏడుగురు పదవిలోకి వచ్చింది. ప్రస్తుతం "వచ్చిన" ప్రధాని మూడువారాల కిందట "వెళ్ళిపోయిన" ప్రధాని! అయితే ఏం! ఈ రాజకీయపు దాగుడు మూతలాటలో ఆ సంగతిని ఎవ్వరూ పట్టించుకోనే లేదు.

అది అప్పటి ఈజిప్టుసీత - ప్రపంచంలో కల్లా వార్తలపుట్ట! ఈజిప్టు బ్రిటన్‌లమధ్య రేగిన దుమారం, కొరియా యుద్ధాన్ని కూడా కంటికి అవకుండా చేసింది. సూయజ్ వద్ద సాగినకొల్పులు ప్రపంచక్కల్లోలానికి దారితీయ వచ్చునేమనుకున్నారు. పత్రికలలో డా॥ ముసద్దిఖ్ (మొసాడెక్) చర్యలు కూడా పత్రికలో లోపలి పుటల్లోకి పోయి, కైరో కల్లోలాలు మొదటిపుటల్లో ప్రముఖ శీర్షికలకింద కొండవిందన సాగినాయి. పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీరు తమదేనన్న అధికారాన్ని కంటే, ఈజిప్టురాజు ఫరూక్, సుడాన్ పైన తనదే ఆధిపత్యం అనడం వింతే అయిపోయింది.

ఆరోజులలో కైరోనుంచి వార్తలను పంపడం అసామాన్య వ్యాపారం కాదు. అనేక దేశాల్లో తిరిగి అనేకరహస్యాలు ఎరిగి కొలువు తీరిన విలేఖరులు కూడా కైరోకు వచ్చి బుర్ర గోకుకోవలసి వచ్చింది కాదు. ఊరికి వస్తూ పోతూ ఉన్న మంత్రి వర్గాలను పేర్కొనడం, (ఆ మంత్రివర్గాలను మహా మేమే నియమించినట్లు) విలేఖరితనానికి మొప్పం అని భావిస్తూ సాగాయి.

వార్తలపుట్ట

కాస్తవానికి ఆనవలిలో ఈజిప్టు నిండా వార్తలే. నహాస్ పాషాను ప్రధాని పదవినుంచి తొలగించి అప్పటి నుంచీ స్వాతంత్ర్యస్వామం ఏ మంత్రి ఉన్నతంగా కనడం లేదుగానీ, సూయజ్ వద్ద బ్రిటిష్ సైన్యాలకూ ఈజిప్టు సైన్యాలకూ మధ్య సాగుతున్న కొల్పులు గొప్పవార్తలే. దక్షిణ సరిహద్దులవద్ద ఈజిప్టువారికీ సూడాన్‌వారికీ పరిపడక ఏ వేళో సంఘటనలు ఉత్పన్నమవుతాయని అనేకులు చెప్పుకుంటున్నారు. పశ్చిమాసియా రక్షణ వ్యవస్థ ఏర్పాటు పట్ల ఈజిప్టు వైఖరిపై రకరకాల మాటలూ వినవస్తున్నాయి. ఆరబ్ లీగ్‌లో విభేదాలు-రాజకీయపు కుట్రలు - ఇవిగాక ప్రతినిత్యం వినవచ్చే రాజప్రాసాదపు కుట్రలు-వీటికతోడు ఉన్నట్లుండి ఏదో ప్రమాదపరిస్థితి ఏర్పడిందని ప్రకటించి వీధులో పాయుచు పైనికులు కాపలాను ఎక్కువ చేసూ ఉంటాయి. అది ఏమి ప్రమాద పరిస్థితి ఎవ్వరికీ తెలియదు; అధికారులు ఎవ్వరూ ఆ ప్రమాద పరిస్థితిని విప్పి చెప్పరు. వీటిని చూస్తే, మరో మంత్రివర్గం ఏర్పడబోతోంది కాబోలు - ఉద్రేకాలు పెరుగుతున్నాయి కాబోలు - అనుకోవాల్సిందే.

కైరోలో గాలిదుమారాలు తరచు. ఎండలు జాస్తి. వేడిఎక్కువ. వార్తలు వండి ప్రపంచానికంతటికీ పడ్డింద వచ్చు.

కత్తిరింపులు

కాని, వార్తలుపుట్ట! ప్రభుత్వానికి సద్భుని వార్తాభాగాలు ఈజిప్టునుంచి బయటకుపోవు. వార్తలను వెంటనే పంపించివేయరు. అదీ 'సెన్సార్' మహత్త్వం.

ప్రధాని హీలాలీపాషా రాజీనామా ఇచ్చాడన్న వార్తను మేము ఇచ్చిన వలభై ఎనిమిదిగంటలకుగానీ 'సెన్సార్' పంపించలేదు! తిర్వాతి నీ ఫీ పాషా రాజీనామా వార్తను ఇరవైనాలుగు గంటలు ఆపివేశారు! రాజప్రాసాదం ఆజ్ఞలను అనుసరించి 'సెన్సార్' వ్యవహరిస్తుంది. విలేఖరులు రాజకీయ సంఘటనల పైన వ్యాఖ్యానాలనూ, మంత్రి వరాలకు సంబంధించిన ఊహాగానాలనూ పంపించరాదని రాజప్రాసాదం నుంచి ఆదేశం! ఏ వ్యాఖ్యానాల్లోనూ ఊహాగానాల్లోనూ ఫరూక్ రాజు పేరు గానీ రాజబంధువుల పేర్లుగానీ కనపడ రాదు.

"కొత్త రక్షణ మంత్రి సంబంధాంధ్యాలను గురించి నేను వ్రాసినదంతా సెన్సారు కత్తిరించేశారు!" అని ఒక కుర్రవిలేఖరి మాతో మొరపెట్టుకున్నాడు.

"అతగాడు, రాజాగారి బావమరిది అని వ్రాయకూడదూ?" అని మాలో పెద్దవాడైన "కోరమీసాలు" (ఇతడు మాకు స్వయంప్రతిపత్తి గాయకుడు) జాలిగా అడిగాడు.

"అవును-నా వార్తనుంచి సూరు మాటలను కీకేసి, తిలతో కాలేని వార్తగా తిరుగుదుచేశేశారు సెన్సార్లు. మా ఆఫీసు వాళ్ళు నా పైనపడగుతారు" అని ఆకుర్ర విలేఖరి వాపోయాడు.

"ఫీఫీసు తేడుకుఅలా ఉండవోయ్! ఇప్పుడు జరిగింది ఒక మహాఘోరం. అట్టాంటివార్త పంపినందుకు నిజానికి నీ ప్యూస్ పోస్టుమలాక్కుని నిన్ను జైలులో పెట్టవల్సింది. నువ్వు చేసినపని అధ్యర్థి దర్బార్ రాజద్రోహం. రాజుగారి పవిత్ర నామధేయంబును, వారి బంధుకోటి పునీతప్రసక్తిని, వార్తలయందు పొక్కనిచ్చుట మనవంటి అపవిత్రజీవులకి దగని బనియని యెరుంగవా?" అని 'శోర మీసాలు' మందలించాడు.

పాపం ఆ కుర్ర విలేఖరి 'సుఖం కోల్పోయినవాడిలాగా' పాపపాత్రను పుచ్చుకున్నాడు. మేము పూడినవ్వులు నవ్వుకున్నాం.

దొడ్డతల

"నేను సెన్సార్‌ల దృష్టిని తప్పించుకోగలిగాను" అని మరో విలేఖరి (బట్టతలకాయ) ప్రకటించాడు.

"ఎట్లా? చెప్పెయ్!"

"ఏముంది! కొత్త రక్షణ మంత్రి ఇరాక్‌కి చాలా అందగాడని ఈ మధ్య నే ఇరాక్ మాజీరాణిని పెళ్ళిచేసుకున్నాడని వ్రాశాను. ఫరూక్ రాజు పేరుగానీ అతడి బంధువుల పేరుగానీ రానియ్యనే లేదు. అయితే, మా ఆఫీసులో నా వార్తను చూసేవాళ్లు ఇట్టే తెలుసుకుంటారు వాడు రాజుగారి బావమరిది అని!" అని బట్టతలకాయ చెప్పి మురిసిపోతున్నాడు.

"బట్టతలకాయ తలకాయ దొడ్డది-ఎట్లాగైనా ప్రాచ్యుడు! సెన్సార్ల కత్తిరింపులు తప్పించుకోనేపద్ధతులపై మాకు గొరవపలహారాదారుడన్నమాట!" అన్నాడు కోరమీసాలు.

ఆ విధంగా ముఖ్యవార్తలను (బయటకు పంపేవీలేక!) మనసారా చర్వించుకుంటూ ఉండేవాళ్ళం.

సైనిక సంరంభం

ఒకనాడు రాత్రి-ఇట్లా మాట్లాడుకుని నిద్రిస్తున్న సమయంలో నా హోటల్ బసకు వెళ్ళాను. సైరన్ పది వంతెన వద్ద "ఆగు" అని తుపాకులు ఎదురయ్యాయి. అమాంతం చేతులు పైకిఎత్తి "షా ఫీ ఎల్ హిందీ" [భారతీయ విలేఖరిని] అని చెప్పకున్నాను. షాఫీఎల్‌హిందీ అనేది తిరుమంత్రం - సూయజ్ కాల్పుల రోజులలో కూడా ఈ మంత్రములంతో యథేచ్ఛగా తిరిగాను. ఆ సైనికులు నాకు వందనంచేసి వెళ్ళిపోనిచ్చారు. ఇక మూడునుగడా, ఆ దోవపొడుగునా పాయుధికలాలు, సైనికులు, లారీలు; అంతా యుద్ధసన్నాహంలాగా ఉంది. మళ్ళీ కొరియా యుద్ధరంగంలో ఉన్నామనిపించింది - ఇరవై ఏళ్ళ కిందట తాయ్‌లాండ్‌లో ఇలాటి సంఘటనే చూశాను.

ఇంతవరకూ జరిగిన రాజకీయ కల్లోలాల్లో సైనికులు జోక్యం కలిగించుకోలేదు. ఇక మొదలు కాబోలను కున్నాను. అయితే దీని వివరాలు తెలుసుకోవాలి తెలుసుకున్నా - ఆవార్తను పంపడం ఎలాగు?

హోటల్‌కు చేరాను. అక్కడా సైన్యమే. నా టెలిఫోన్ తీగలను కత్తిరించేశారు! ఆ! ఇది ఏదో తిరుగుబాటు వ్యవహారమే. ఆ హోటల్‌లో నే ఈజిప్టునుంచి బయటదేశాలకు సమాచారం ప్రసారంచేసే కార్యాలయం కూడా ఉన్నది. సెన్సారు, పక్కన ఒక సైనికోద్యోగి ఉన్నారు. ఇక్కడ తిరుగుబాటు ప్రారంభ సమయం ఇంద నివేదికవార్త అందించాను. సెన్సారు జాకబుల్‌ను తీసుకొని "తెలవారే ఖరీ సెన్సారు పీడ్రికా వారు ఇక్కడ వచ్చు-ఇష్టాఅల్లా" అన్నాడు చిరునవ్వుతో.

ఇవతలకు వచ్చాను - తిరుగుబాటు జార్జ కార్యస్థానం ఎక్కడ ఉన్నదో తెలుసుకోవాలి. ఎవరు చెపాయ?

కాని విలేఖరు లెవ్వరూ ఊహాగానాలు చేయలేదు. పొనుఘుతితోనే వార్తలు పంపారు.

తేలికగా ముగిసింది

మర్నాడు ఉదయం, అలెగాండ్రియాలో రాజప్రాసాదం (రాస్ ఎల్ తిన్ భవనం) చుట్టూకూడా తిరుగుబాటు సైనికులు చేరినట్లు వార్తలు పొక్కాయి తిరుగుబాటు అనుకున్నదే సాగిందన్నారు. ఎనిమిది గంటలకు రేడియోలో "ఇప్పుడు మేజర్ జనరల్ మహమూద్ నజీబ్ ఒక ముఖ్య సందేశాన్ని ప్రసారం చేస్తారు"అని ప్రకటన వెలువడింది.

నజీబ్ ప్రసంగం చాలా చిన్నది - స్పష్టంగానిక్కచ్చిగా మాట్లాడేశాడు- "జిల్లం చాలా క్లిష్ట పరిస్థితులను గడుపుతున్నది; కొందరు యువసైనికోద్యోగులు అవినీతి నిర్మూలనకు పూనుకున్నారు, ఎవ్వరూ ఆందోళన పడవలసిన పరిస్థితి ఏమీ లేదు; ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలి; దార్జాన్యాలు చేయరాదు. విదేశీయులు రక్షణ బాధ్యతను సైన్యం స్వీకరించింది."

అంతే—ఇంత తేలికగా తిరుగుబాటు ముగిసిపోయిందా? నజీబ్‌ను కలవాలి. ఎట్లా? ఏదో చేయాలి.

ఫరూక్ రాజు అలెగాండ్రియాలో రాస్ ఎల్ తిన్ భవనంలో కూర్చుని ఎత్తులు వేస్తుంటే, కైరోలోని సైనికోద్యోగులు తమ పథకాలు తాము వేసుకున్నారు. రాజుగారికి ముఖ్యులైన పెదలందరూ స్విట్జర్‌లాండ్‌లో ఫ్రాన్సులో విహారాలుచూస్తూ ఆటవిడుపు గడుపుతున్నారు. తిరుగుబాటు సయించని పెద్ద ఉద్యోగులను చిన్న ఉద్యోగులు ఇళ్ళల్లో పెట్టి తాళాలు వేసి పారిపోయారు. ఇల్లాంటి పెద్ద ఉద్యోగుల్లో నజీబ్ పోదరుడుకూడా ఉన్నాడు. వాస్తవానికి నజీబ్‌కు ఈ తిరుగుబాటు సమ్మతమే! పెద్ద ప్రమేయం లేదు కొద్దిరోజుల క్రిందట నజీబ్‌ను రక్షణమంత్రిగా నియమించాలని ఒక సూచన రాజాను అందింది-రాజా ఆ సూచనను తిరస్కరించడమే గాక, నజీబ్‌ను జైలులో పెట్టాలని కూడా నిర్ణయించాడు. అందువల్ల నజీబ్ తిరుగుబాటుద్వారా జయపడ్డవాడు. జయకర్తయ్యాత్రం బాగానే నిర్వహించాడు.

ఈ తిరుగుబాటు వార్తను మాత్రం సెన్సార్లు అడ్డగించలేదు. అసలు మామూలు పరిస్థితులు ఏవీ తెలిసింపులు కాకుండా, తిరుగుబాటు మామూలు తిరుగుబాటు అనిపించింది. ఆరాత్రి (28 జూలై 1952) కల్లా వీధులలో సైనికుల కాపలాలను ఉపసంహరించి వేశారు. ఉత్సవం జరిపారు. అంతే కోలాహలం వేను ఏమాత్రమూ చూడలేదు.

పనికిరాని బెదిరింపు

ఈలోగా అలెగ్జాండ్రియాలో రాస్ ఎల్ తిన్ భవనంలో కూర్చునే ఫరూక్ రాజు మంత్రివర్గాలు ప్రారంభించాడు- తన శాపనార్థాలతో జరిపే మంత్రివర్గాలు నిష్ప్రయోజనం అని ఋజువైంది. 'జిల్లాన్ని వదలిపోతాను సుమా' అని బెదిరించాడట. ఏమీ లాభం లేకపోయింది. అసలు రాస్ ఎల్ తిన్ ప్రాపాదంచుట్టూ తిరుగుబాటు సైనికుల కాపలా ఉంది! ఎక్కడికి పారిపోగలడు? విధిలేక నజీబ్‌ను సైన్యాధిపతిగా, అలీమహర్ పాషాను ప్రధానిగా నియమించాడు. మిగతా వివరాలు పనికి మిగతా మంత్రులెవరు? ఎవరు చెప్తారు!

తిరుగుబాటుదార్ల కార్యాలయం, పిరమిడ్ల దగ్గర ఉన్నదని ఒక పుకారు. ఈలోగా రాజును బెదిరిందడానికి నజీబ్ అలెగ్జాండ్రియాకు బిల్లబట్లు మరోపుకారు. ఈ పుకారును వార్తగా మార్చి పంపాను. సెన్సార్లు అది సరియైన వార్త కాదని, దాన్ని పంప నిరాకరించారు! మరి సరియైన వార్తనిమిటో సెన్సార్ చెప్పడు!

రాజు ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటుచేసిన కర్ఫ్యూలను తొలగించివేశారు.

నజీబ్‌తో

ఒక మిత్రుని ఆశ్రయించాను. ఆతడు

(5 వ పేజీ చూడుడు)

ఆరబ్ రాజ్యాల్లో అమెరికా పట్ల అనుకూలభావం

ఆరబ్ రాజ్యాల్లో అమెరికా పట్ల అనుకూలభావం కలిగింది. అయితే సిరియా, ఈజిప్టు కలిసి సంయుక్త ఆరబ్ రిపబ్లిక్‌గా ఏర్పడినప్పట్నుంచీ అమెరికా వైఖరిలో మార్పు ప్రారంభమైంది. పశ్చిమాసియాలో శ్రీ నాసర్ ప్రాపకం వృద్ధి అయితే పశ్చిమ రాజ్యాల అపేక్షలకు అంతరాయం ఏర్పడుతుందనే అనుమానం పశ్చిమ రాజ్యాలకు, అమెరికాకు కలిగింది.

గుంటూరులో ఓవర్ బ్రిడ్జికి ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

సంగం జాగర్లమూడివద్ద నీటిసరఫరా "హెడ్‌వర్క్స్"కు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 4: రహదార్లు అభివృద్ధి చెందనిదే దేశం ముందుకు పోజాలదని, పారిశ్రామికంగా యితర దేశాలతో పోటీచేసే శక్తి భారతదేశానికి కలగాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అమరావతి రోడ్డుపైనున్న రైలుమార్గంపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ చెప్పారు. దీని నిర్మాణానికి రు 10 లక్షలు వెచ్చిస్తారు.

సభా ప్రారంభంలో శ్రీ ఏసురత్నం బృందం నాదస్వరం వాయించారు. శ్రీ యన్. వి. యల్. నరసింహారావు స్వాగతమిచ్చారు. రహదార్ల సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ ఆర్. రామమోహనరావు నివేదిక సమర్పిస్తూ ఇటువంటి ఓవర్ బ్రిడ్జి ఆంధ్రలో ఇదే ప్రథమమని తెలిపారు. లెవెల్ క్రాసింగుల వద్ద కిటకిట, కాలయాపన నివారించే నిమిత్తం ఇది తలపెట్టామని వివరించారు. బ్రిడ్జిని రైల్వేశాఖ నిర్మిస్తుందని, "అప్రోచ్" రోడ్లు నిర్మాణానికి అయ్యే ఖర్చు రు 7 లక్షలు పురపాలక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం, భరిస్తారని పేర్కొన్నారు. "అప్రోచ్" రోడ వెడల్పు 24 అడుగులు ఉంటుందనీ, 6 అడుగుల వెడల్పుగల రెండు వైపులా కాలిబాట లుంటాయని నివేదికలో తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం ఒక ఏడాదిలో పూర్తికాగలదని సూచించారు.

శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేస్తూ గుంటూరులో అనేక పథకాలు అమలు జరగడం అదృష్టమన్నారు. గుంటూరు జిల్లాలో అపరిమితమైన సహజ సంపదలున్నాయనీ, పెట్టుబడికి మంచి ప్రతిఫలంకూడా వస్తుంటే కన్పిస్తుందని చెప్పారు. పనులు ప్రారంభించడం కంటే పూర్తిగావడం చాలా ముఖ్యమన్నారు. పనులపై రోడ్డు వంతెనలు ప్రస్తావిస్తూ గోదావరిపై ఒకటి నిర్మాణం కాగలదని తెలిపారు. కృష్ణపై రెండుమార్గాల నిర్మాణం పూర్తయిందనీ, గట్టువద్ద మరొకటి పూర్తికావొస్తుందనీ, చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెప్పుకొనిన పారిశ్రామికాభివృద్ధి జరుగలేదన్నారు. అంతర్జాతీయ రాజకీయాలు ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ రాజనీతిజ్ఞతను, వాయుత్వాన్ని ప్రశంసించారు. డివిజనల్ ఇంజనీరు శ్రీ యం. రాఘవయ్య వందనమర్పించారు.

హెడ్‌వర్క్సుకు ప్రారంభోత్సవం

సంగం జాగర్లమూడివద్ద గుంటూరు నీటిసరఫరాపథకం "హెడ్‌వర్క్స్"కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యన్. వి. యల్. నరసింహారావు స్వాగతమిచ్చారు. ప్రజారోగ్య ఇంజనీరు శ్రీ కె. సుబ్బారావు నివేదిక సమర్పిస్తూ ఈ పథకం అమలుకు రు 97 వేలు ఖర్చు అయిందనీ, సుమారు 9 వేల ఇండ్లకు కుళాయిలు పెట్టగలవనీ తెలిపారు. పట్టణ జనాభా 1½ లక్షకు పరిపోయే నీరు మాత్రమేగాక దాదాపు 220 వేల జనాభాకు కూడా పరిపోయే నీటిని సరఫరా చేసే విధంగా నిర్మాణం జరిగిందనీ వివరించారు. రోజుకు మనిషికి 25 గాలన నీరు సగటున సరఫరా కాగలదన్నారు. ఇదిగాక పరిసర గ్రామాలలో రోజుకు మనిషికి 10 గ్యాలన్లు కూడా సరఫరా కాగలదని సూచించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రారంభం చేస్తూ ప్రజలు, ప్రభుత్వం, స్థానిక సంస్థలు, కలిసి పనిచేస్తే ఎటువంటి పథకాలైనా అమలు జరగగలవన్నారు. పల్లెలలో సౌకర్యాలులేక బస్తీలకు ఎగబడే జనం మూలంగా పట్టణాలలో జనసాంద్రత ఎక్కువవుతోందన్నారు. ఇతర రాష్ట్రాలకంటే ఆంధ్రలో ముందుకు పోగలగడమే తమ ఆకాంక్ష అని తెలిపారు. శ్రీ కె. జాగయ్య వందన మర్పించారు.

భారతసేవక సమాజం నిర్వహిస్తున్న మహిళాకేంద్రాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. శ్రీ పి. వీరయ్య చౌదరి ప్రభృతులు స్వాగతమిచ్చారు. శ్రీ సంజీవరెడ్డి దేశీ పువర్నిర్మాణ కార్యక్రమాలలో గ్రామీణ స్త్రీలు కూడా ఉత్సాహంగా పాలుగొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేంద్రానికి ఈ ఏడాది గ్రాంటు మంజూరు కానివిషయం పరిశీలిస్తామన్నారు.

అయ్యంగారి పంచాంగం

నిలంబనామ సం॥ అధిక శ్రావణ బ॥ షష్ఠి 1958 సం॥ ఆగస్టు 6 బుధవారం

బ॥ షష్ఠి 7-58 అశ్విని పూర్తి సూర్యోదయం రా 2-29 అస్తమయం 4-17 కు.

బ॥ సప్తమి ఆగస్టు 7 గురువారం సూ॥ సప్తమి 10-10 అశ్విని 7-0 సూర్యోదయం 17-44 అస్తమయం 19-81 కు.

సంపాదకునకు లేఖలు

కుప్పం సబ్ తాలూకాలో క్షామ పరిస్థితులు

ఆర్యా, గత మూడు సంవత్సరాలుగా కుప్పం సబ్ తాలూకాలోని వెంకటగిరి కోట, కుప్పం, రామకుప్పం గ్రామాలలో ఏమాత్రపు వర్షాలు లేవు. ఒక, రెండు సంవత్సరాలనుంచీ ఏర్పడినక్షామపరిస్థితులు ఈసంవత్సరము తీవ్రరూపందాల్చి ప్రజలను,ముఖ్యంగా రైతులను దుర్భర దారిద్ర్యమునకు బలిచేయుచున్నవి. ప్రజలకు వ్యవసాయ పనులు లేవు. ఈ తాలూకా చుట్టుప్రక్కల పండమైళ్ళకులోగా ఎటికర్మాగారములు, పారిశ్రామిక కేంద్రములు ఇతర నిర్మాణ కార్యక్రమములు లేనందువల్ల ప్రజలు పలసపోవుటకు కూడ వీలులేకున్నది. అడవులలో వర్షాభావమువల్ల పచ్చిగడ్డియు ఏమాత్రం లేకపోవటంచేత, తిటాకులు, పంటలు, చెలువులు మొదలగు వాటియందు బొత్తిగా నీరులేక పోవటంచేత, పశువులు మేయుటకు ఆహారము తాగుటకు నీరు లేక ఈ కరువునకు బలియవుచున్నవి.

పల్లెలలో మంచినీటి భావులయందు నీరులేనందువల్ల ప్రజలు దురవస్థలకు లోనవుచున్నారు. ఇంతవరకు ఈ సంవత్సరము ఒకచుక్క వర్షము ఈ పరిసరములలో పడలేదు. ప్రజలు కటకట లాడుచున్నారు. దరిద్రదేవతనలు వైపులా తాండవమాడుచున్నది. పరిస్థితులు ఇంకను క్షీణించి "అన్నమో రామచంద్రా!" అని ప్రజలు దూర ప్రాంతములకు వలసపోవండ, వెంటనే ప్రభుత్వము కొమునివారణ కార్యక్రమమునకు పూనుకొని, ముఖ్యముగా రైతులకు కూలిపనులు కల్పించి, వారి రక్షణకై వెంటనే కృషిసల్పవలయును.

ఇందులకై అనేక సంవత్సరములుగా ప్రజలు కోరుతున్న గిరివాసయ్య వొడ్డు "కుప్పం—కె. జి. యఫ్" రోడ్డును ముదలగు ఇతర గ్రామబాటల నిర్మాణములను వెంటనే మంజూరుచేయవలయును. పశుగ్రాసమును ప్రభుత్వము స

అరబ్ ప్రపంచంలో విప్లవం

(4 వ పేజీ తరువాయి)

నజీబ్‌కు వేలువిడిచిన స్నేహితుడు. అతడిద్వారా నజీబ్ స్నేహితుని పట్టుకుని ఊరిబయట ఒక సైనిక స్థావరానికి చేరాను. ఆ స్నేహితుడు నన్ను ఒక సైనికోద్యోగికి అప్పగించాడు. ఆ ఉద్యోగి "జనరల్ నజీబ్ ప్రస్తుతం ఎవ్వరినీ చూడరే-ఎవరూ వసారని కూడా కార్యక్రమంలో లేదే-అయినా ఉండండి, ఇప్పుడే వస్తాను" అని లోపలికి వెళ్ళాడు. మేము ఉన్నబోట ఒక ఏనుగులాంటి సైనికుడు కాపలా ఉన్నాడు.

నిముషంలో ఆ సైనికోద్యోగి తిరిగి వచ్చి మమ్మల్ని లోపలికి పిలిచి మన్నాడు—తీసా లోపలికి వచ్చాడు మూతో! నజీబ్ ఎదుట పడ్డాం—మూడు నాలుగు రోజులుగా పెరిగిన గడ్డంతో డస్సిఉన్నట్లు కనపడ్డాడు నజీబ్. తిరుగుబాటు వాయకుడివలే (అంటే భీకరలక్షణాలతో) కనపడలేదు. నేను ఇంగ్లీషులోనే మాట్లాడాను. నజీబ్ కూడా ఇంగ్లీషులోనే సమాధానమిచ్చాడు. అలా చేయకుండంనుంచి పెలుతున్న మాటలను మెల్లంగా స్ఫుటంగా ముక్తసరిగా మాట్లాడాడు.

"అంతా ప్రశాంతంగానే ఉంది-ఆనందించదగిన విషయం—కొత్త పరిపాలనపట్ల దేశంలోని సైనికులందరూ విశ్వాసం ప్రకటించడం అయింది. దౌర్జన్యాలు జరగలేదు. అవినీతి నిర్మూలనకోసమే తిరుగుబాటు జరిగింది. మరి పెద్ద లక్ష్యాలూ లేవు. రాజు విషయం—దానిని చర్చించవద్దు" అని నే నడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పాడు.

ఇక ప్రశ్నలు సమాధానాలు అయిపోయిన వన్నట్లుగా, "తినుకు కాఫీ కూడా ఇవ్వలేక పోతున్నాను. తుమించండి. మళ్లీ కలుసుకుందాం" అని చేయి జాచాడు—కరగ్రహణం చేసి బయటపడ్డాను.

నేను ప్రస్తుత వార్తా ప్రపంచంలో పెద్దవార్త సంపాదించాను!

రాజు భవిష్యత్తుమీద ఊహాగానాలు రేగుతూనే ఉన్నాయి. ఈజిప్టు ప్రజలలో కాదు—విదేశీయులలో!

రాజుకు ఘనమైన వీడ్కోలు

జూలై 25 వచ్చింది - అలెగాండ్రియాలో రాజ ప్రాసాదముందు సైనికుల కూడావుడి! ఈసారి ప్రజలపైన నిర్బంధాలు లేవు. ఆ తమాషాను అందరూ చూడవచ్చు. రాజును వెళ్ళిపొమ్మంటున్నట్లుంది. 1936 లో పదహారేళ్ళ పసిబాలుడుగా ఫరూక్ రాజ్యానికి వచ్చాడు - అతడు సింహాసనం అధిష్ఠించడంతో ఈజిప్టు ఆధిపత్యం పండించబడుతున్నారు. తీరా 1950 లో ఫరూక్ యూరప్‌లో విహరించి వచ్చినతర్వాత నిజమైన రాజకీయ నాయకులు - పరిపాలన జ్ఞానాలేదు, విప్లవం రేగవచ్చు సుమా - అని హెచ్చరిస్తూ ఒక విజ్ఞాపన ఇచ్చినప్పుడు, రాజు ఆ హెచ్చరికను పెడచెవి పెటలేదు. ఇజ్రేల్ పైన యుద్ధం మీదు చెప్పి యూరప్‌లో పనికి రాని ఆయుధాలు పరికరాలు కొనితేనూ తన బంధువులూ తన పేదార్లు లాభాలు దండుకున్నట్లు లోకం కోడై కూస్తున్నా పట్టించుకోలేదు. చేస్తున్న అభాయిత్యాలకు పుట్టలకూ లెక్కలేదు. తీరా స్వేచ్ఛం ఎదురుతిరిగేసరికి, తన కాపలాదార్లూ, తన పేదారూకలికానికి కూడా లేకుండా అదృశ్యమైపోయారు. సమయానికి కనపడిన వ్యక్తి అమెరికా రాయబారి! ఒక రుగు బాటు దార్లు రాజప్రసాదంలో ప్రవేశించి, "రాజు పదవీ విరమణ చేశాడు" అని ప్రకటించివేశారు. రేడియోలో నజీబ్ ఇదేప్రకటన చేశాడు. ప్రజలు ఆనందంతో టప్పట్లు కొట్టి గంతులు వేశారు.

అంతే-రాజు అలెగాండ్రియా రేవు చేరుతున్నాడు. మంత్రులు, ఉద్యోగులు, రాయబారులు, రాజకీయనాయకులు రేవుదగ్గరవచ్చి రాజుకు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు. రాజు అందరితో కరస్పర్శ చేశారు. 'మహాశా' అనే పడినదాకా ఎక్కి చేతిరుమాలు కళ్లపైకి ఎత్తాడు. పడవకదిలింది. ఏమివీడ్కోలు!

ఆకాయంత్రం నజీబ్ పత్రికా విలేఖరులగోష్ఠిలో "చాలా గడుపరిస్థితిని గడిపివేయ గలిగాము. సామాన్యంగా పని చేశాము. అంతా సవ్యంగా గడిచినందుకు అల్లాకు కృతజ్ఞులం"అనిచెప్పాడు.

జూదంలో ఓటమి!

ఆరాత్రి కైరోకు తిరిగివస్తుంటే మాకు ప్రవిలేఖరి ఆ పంథుడవలను చిత్రించిత్రాలుగా ఎంతో ఉత్సాహంతో వర్ణించాడు. "ఎంత గొప్పవింత-ఎంత చరిత్రాత్మక సంఘటన!-ఎంత నిరాడంబరంగా జరిగిపోయింది!-ఈ నజీబ్ చూడండి, ఎంతసాదామనిషో! ఇక్కడ టెలివిజన్ ఉంటే, ప్రపంచమంతా చూసేది ఆ పజవదృశ్యాన్ని!" అని లంకించుకున్నాడు.

"అదంతా సరి--రాజ్యాన్ని వదులుకుంటానంటూ ఫరూక్ రాజా నజీబ్‌తో ఏమన్నాడో మీకు తెలుసునా?" అని కోరమీసాలు ఒత్తుతూ వేశాడు.

"ఆ! చెప్పండి! చెప్పండి! లోపలికధలు తెలుసుకోవడంలో మీరు ఘనులు! ఏదో సందు చూసుకుని మీరు రాస్ఎల్‌తిన్ ప్రాసాదం భోజనాలగోష్ఠిలదూర్చి ఉంటారు" అన్నాడొక విలేఖరి.

కోరమీసాలు ఇటూ చెప్పాడు: మీరు నవ్వుతారేమో-పోనీ, నవ్వండి! నేనివిషయమును మహోన్నత అభిజ్ఞవర్గాలనుంచి తెలిసికొంటిని! మనకు తెలుసు-ఆ ఫరూక్ పట్టి జూదగాడని. ఓడిపోతున్నానని తెలిసి-అతగాడికి ఆటపోకడలు బాగా తెలుసుకాబట్టి-నజీబ్‌తో, నువ్వు గెల్చావు అని చెప్పేశాడు. 'ఆటలో నువ్వుముందుపడ్డావు-నేను వెనకపడ్డాను-నిన్ను అందుకోలేక పోయాను-తీరా నన్ను పట్టేశావు' అని అన్నాడు."

"ప్రతి తిరుగుబాటుకూ ఆదిమూల సిద్ధాంతం. అయితే తిరుగుబాటు ఫలితం తిరుగుబాటు. మొదటి తిరుగుబాటు ఈ జ్వాల తోరణానికి ప్రారంభోత్సవం. చూస్తూ ఉందాం. ఈ జాగ్రత్తవహనం ఇంతే" అన్నాడు బట్టతలకాయ.

కైరో చేరడానికి తిరుగుబాట్లు విప్లవాలు హత్యలు మా సంభాషణా వస్తువులు.

తర్వాత తర్వాత

ఫరూక్ వెళ్లిపోయిన ఆయువా లో నజీబ్ ప్రధాన మంత్రి అయినాడు తర్వాత తర్వాత ఆ పదవిని నజీబ్ నుంచి నాసర్ లాక్కున్నాడు. ఈజిప్టునుంచి బ్రిటిష్ సేనలు పూర్తిగా వదిలిపోయాయి. ఆతర్వాత బ్రిటన్ ఫ్రాన్సు ఇజ్రేలు కలిసి ఈజిప్టును కాజేయాలని ప్రయత్నించాయి.

అయితే ఏం! ఈజిప్టులో జరిగిన సంఘటనలు అరబ్ ప్రపంచాన్ని కదల్చివేశాయి. రకరకాల సంఘటనలూ, ఒకదాన్ని తరుముకొని ఇంకొకటి, జరుగుతున్నాయి. ఇటీవల అంతర్జాతీయ ప్రచారయుద్ధం కూడా అరబ్ దేశాల్లో తిష్ఠవేసుకుపోయింది. అరబ్ లతో స్నేహం చేసుకోవడానికి చాలాదేశాలు తహతహలాడుతున్నాయి.

ఈజిప్టులో తిరుగుబాటు జరిగిన ఆరేళ్ళకు, సరిగ్గా అల్లాగే ఇరాక్ లోనూ జరిగింది-కించిత్తు రక్తపాతాన్ని మినహాయిస్తే. "ఇరాక్ విజయం, ఈజిప్టు విజయం" అని నాసర్ ప్రకటించాడు.

ఈజిప్టు తిరుగుబాటు అరబ్ ప్రపంచ చరిత్రలో ప్రముఖ సంఘటన.

[భారతజ్యోతి నుంచి]

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, ఆగస్టు 4: హైదరాబాదు - 1, - 2 మండలాల కార్మికశాఖోద్యోగాల కార్యాలయాలను ముషీరాబ్ టాంక్-కార్మిక న్యాయస్థానం భవనంలోనుంచి హిమాయత్ నగర్‌లో ఉర్దూ హాలీభవనాలకు చేరువలోని 8-6-149 నంబరు భవనాలలోకి మారినవి.

* * *

కాసనపళి కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి, స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త గవర్నరును రాజభవనంలో నిన్న సందర్శించారు.

* * *

కరీంనగరం, ఖమ్మంమెటలో వెంటనే ఉద్యోగసాధక కార్యాలయాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఆ రెండు పట్టణాలలోనూ జిల్లా ఉద్యోగ పాధక కేంద్రాలను నెలకొల్పే ఏర్పాట్లు జరుగుతున్నవి.

* * *

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రీ మెడికల్, ప్రీ ఇంజనీరింగ్, తరగతులలో చేరి విద్యాభ్యాసం చేయదగిన విద్యార్థుల జాబితాలను నిజాం కళాశాల, మహిళా కళాశాల, హైదరాబాదు సైఫాబాదు సైన్సుకళాశాల, సికింద్రాబాదు సైన్సుకళాశాల, వరంగల్లు ఆర్ట్సు కళాశాలల నోటీసుబోర్డులకు అంటించారు. చేరవలసిన విద్యార్థులు ఈ నెల 14 వ తేదీ లేదా ఆలోగా ఆయా కళాశాలలకు ముఖం చెల్లించాలి.

మద్రాస్ మార్కెటు సమీక్ష

వేరుశనగనూనె ధరల తగ్గుదల

మద్రాసు, ఆగస్టు 5: ఇరాక్ ప్రభుత్వాన్ని బాగ్దాద్ కూటమిరాజ్యాలతో సహా అన్ని రాజ్యాలు పరిగణించటంతోనూ, లెబనాన్‌లో నూతన అధ్యక్షుని ఎన్నిక పూర్తి అయినందున మాగత వారం తగినముఖం పట్టిన వేరుశెనగ పప్పునూనె ధరలు ఈ వారం మరింత గాపడిపోయాయి. స్థానిక పంట పరిస్థితిబట్టి ధరల తగ్గుదలకు అవసరం లేకపోయినా వాయిదా వ్యాపారస్తులు ధరలను ఆదుపులో వుంచుతున్నారు. దక్షిణ ఆర్కాటుజిల్లాలో నూనె గింజల ధరలు రు 342, రు 336 తో ప్రారంభమై రు 332, 328 కి పడిపోయింది. కొనుగోలు జాగ్రత్తగా వున్నందున బొంబాయి, మెయూరు ఆంధ్ర ప్రదేశ్ లలో వేరుశెనగ పైర్లు బాగా వున్నాయి. కాని దక్షిణాదిన వర్షంలేక ఇంతవరకు 25% నాట్లు మాత్రం పూర్తిఅయ్యాయి. దక్షిణ ఆర్కాటుజిల్లాలో వేసవి మహనూల్ జోరుగా హుషారుగా వుంది. దిగుబడి తక్కువగా వుండే సూచనలు కనిపిస్తున్నాయి. విల్లుపురంలో వేరుశెనగపప్పు ధర పుట్టె 1 కు 200 లకు నుండి యీ వారం రు 185 అయింది. మద్రాసులో ధర రు 189 నుండి రు 179 కి 180 వరకు తగ్గింది.

జోర్డాన్, సిరియాల సరిహద్దు మూసివేత

జోర్డాన్‌లో సిరియనుల ప్రవేశానికి అనుమతి నిరాకరణ

అమ్మాన్, ఆగస్టు 4 : జోర్డాన్, సిరియాల మధ్య 200 మైళ్లు పొడవు ఉన్న సరిహద్దును సిరియా మూసివేసినట్లు జోర్డాన్ ఈవేళ ఆరోపించినది. దీనికి ప్రతిచర్యగా జోర్డాన్‌లో సిరియనుల ప్రవేశాన్ని నిషేధించినట్లు జోర్డాన్ ప్రకటించినది.

రెండువారాల క్రిందట ఇరాక్‌లో విప్లవం సంభవించిన తరువాతి సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో రాజకీయ సంబంధాలను జోర్డాన్ తెంచుకున్నది.

(పరిహద్దును మూసివేసినదీ జోర్డాన్ ప్రభుత్వమే నని, ఈ ఉభయదేశాల మధ్య రాకపోకలనుకూడా జోర్డాన్ నిషేధించినదని డమాస్కస్‌లో అధికారరీత్యా ప్రకటించారు.)

ఈ లోగా అమ్మాన్‌కు బ్రిటిష్ విమానాల రాకపోకలు నిలచిపోయి ఇప్పటికి 48 గంటలు అయినది.

(బ్రిటిష్ విమానాలు ఇజ్రేల్ మీదుగా రాకపోకలు సాగించడానికి ఇజ్రేల్ అనుమతి నిరాకరించినట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి లండన్‌లో బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు. బ్రిటిష్ విమానాల రాకపోకలు నిలిచినట్లు ఇజ్రేల్ రేడియో ప్రకటించినది.)

అమ్మాన్ విమానాశ్రయ ప్రాంతంలోని బ్రిటిష్ సైనికులకు ఆహార పదార్థాలు యథపరిశీరాలు పుష్కలంగా ఉన్నవని, తమకు ఆందోళన ఏమీ లేదని జోర్డాన్‌లోని బ్రిటిష్ సైన్యాధికారుల ప్రతినిధి చెప్పారు.

"అరబ్ సమాఖ్యకార్యాధ్యక్షులు వహించే కీ ఇప్పటి ఇరాక్ ప్రభుత్వానికి లేని కారణంచేత ఆగస్టు 1 వ తేదీ నుంచి అరబ్ సమాఖ్య రద్దు అయిన"దంటూ జోర్డాన్ రాజు హుస్సేన్ ప్రకటించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా జోర్డాన్ రాజ్యాంగ చట్టాన్ని పరిపాలనా వ్యవస్థను మార్చడానికి అధికారులు తగు చర్యలు జరుపుతున్నారు.

ఈ లోగా జోర్డాన్ ప్రభుత్వాన్ని కూల్చాలనుకునే ప్రయత్నంచేసిన నేరానికి కొందరు జోర్డాన్ పౌరులపై విచారణ సాగుతున్నది.

అమెరికా బ్రిటన్‌ల విమానాలు

ప్రయాణాలు నిలుపు చేయమన ఇజ్రేల్ సూచన

టెల్‌అవీవ్ (ఇజ్రేల్) ఆగస్టు 4 : ఇజ్రేల్ భూభాగం మీదుగా జోర్డానకు సైనికులను సరకులను రవాణా చేయడానికి విమానాలు సాగిస్తున్న రాకపోకలు వెంటనే ఆంతం కావాలని బ్రిటన్, అమెరికాలకు ఇజ్రేల్ తెలియపరచినదని ఇక్కడి అధికార వర్గాలవారు ఈవేళ చెప్పారు.

తమ విమానాలు రాకపోకలు కొనసాగించడానికి అనుమతించమని బ్రిటన్ అమెరికాలు నిన్న ఇజ్రేల్‌ను కోరినవి. అనుమతి ఇవ్వడానికి నిరాకరిస్తూ ప్రస్తుతం సాగుతున్న విమానాల రాకపోకలు వెంటనే ఆంతం కావాలని ఇజ్రేల్ కోరినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

త్రిపుర సరిహద్దులో పాక్ సైన్యాలు

(1 వ పేజీ తరువాయి)

తున్నూడా, పట్టుకొని పోనీయడం లేదు. ఈ పరుకులను ఆతరాదని పూర్వం ఈ రెండు దేశాలు ఒప్పందం వ్రాసుకొనివున్నా పాక్ అధికారులు, ఆ ఒప్పందాన్ని ఎంతమాత్రం ఖాతరు చేయడంలేదు.

అంజాద్ ఆలీ ప్రకటన

లక్ష్మీపూర్ వృత్తాంతాన్ని గురించి పాక్ ఆర్థిక మంత్రి శ్రీ అంజాద్ ఆలీ కరాచీలో ఒక ప్రకటన చేశారు. "లక్ష్మీపూర్ వృత్తాంతాన్ని మేము భారత ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చి వున్నాము. అక్కడనుంచి భారత సైన్యాలను ఉపసంహరించి శాంతియుతమైన మంతనాలద్వారా, ఈ వ్యవహారాన్ని భారత ప్రభుత్వం పరిష్కరించుకోగలదని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు.

ఈ ప్రకటనలోనే అంజాద్ ఆలీ, మొన్న సీనియర్ పండితపంత్ పాకిస్తాన్‌కు చేసివున్న హెచ్చరికను గుర్తిస్తూడా ప్రస్తావించారు. "ఇంకా 23 రోజుల్లో భారత్-పాకిస్తాన్ మంత్రుల సమావేశం జరగబోతూ వుండగా పండితపంత్ ఈ హెచ్చరికలు చేయడం దేనికో వాకు అర్థంకాకుండా వుంది. తన సైనిక బలాన్ని ప్రదర్శించి, పాకిస్తాన్‌ను బెదరించవచ్చును. అని భారతజేబం భావిస్తోందేమోగాని, ఆ బలాన్ని చూచి ఇక్కడ బెదిరే వాళ్ళెవరూ లేరు" అని శ్రీ అజాద్ ఆలీ ఇందులో అన్నారు

పాకిస్తాన్ గూఢచారి ఉద్యోగుల అరెస్టు

శ్రీనగర్, ఆగస్టు 4: ఊరీప్రాంతంలో యుద్ధవిరమణ సరిహద్దులనుదాటి కాశ్మీర్‌లో ప్రవేశించిన పాకిస్తాన్ గూఢచారి ఉద్యోగులు, ఇల్లా బక్ష మహమ్మద్ ఇబ్రాహీంలను కాశ్మీర్ పోలీసులు అరెస్టుచేశారు.

వీరిదగ్గర కొన్ని ఆయుధాలు కొంత మందుగుండు సామాను గూడా పోలీసులకు దొరికింది.

ఊరీ ప్రాంతంలో జాతీయ మహాసభ నాయకులైన రాజా మహమ్మద్ ఆక్తార్ ఖాన్, రాజా సర్ గులాం ఖాన్‌ల ఇళ్ళను నాశనం చెయ్యడానికి తాను వచ్చివున్నట్లు ఈ పాకిస్తాన్ ఉద్యోగులు ఒప్పుకున్నారు.

భారత దేశంలోని ధ్వంసకరపు పనులు రెచ్చగొట్టడానికి తమకు పాకిస్తాన్ శిక్షణ ఇచ్చినట్లు యుద్ధవిరమణ సరిహద్దు సమీపంలో పాకిస్తాన్ సరిహద్దు గూఢచారి దళాధిపతి ఖాన్ మహమ్మద్ అధ్వర్యంలో శిక్షణ కేంద్రం నడుస్తున్నట్లు గూడా వీళ్లు తెలిశారేగారు.

వీరితో గూడా ఇంకో ముగ్గురు గూడా సరిహద్దులను దాటారుటగాని, వీరిని పట్టుకోగానే వాళ్ళు పాకిస్తాన్‌లోకి జారిపోయారు.

పత్తేఘడ్‌లో గజదొంగ కాల్చివేత

భత్తేఘడ్, ఆగస్టు 4: ఈ జిల్లాలో పేరుమోగిన గజదొంగ కాశీరాంను సంఘటనలో పోలీసులు కాల్చి చంపివేశారు. ఫతేఘడ్ పోలీసు శాఖ ఉద్యోగి శ్రీ కె. యన్. శిష్ఠ గాయపడిన (కాశీరాం అనుచరుడు) పోలీసు పోల్‌ను అరెస్టుచేశారు.

సైప్రస్‌లో యుద్ధవిరమణ

గ్రీకువిప్లవకారుల నాయకునిప్రకటన

నికోసియా, ఆగస్టు 4: బ్రిటిష్ సైన్యాలతోను, తురుష్కులతోను సాగిస్తున్న పోరాటాన్ని వెంటనే నిలుపుచేయడానికి నిశ్చయించినట్లు సైప్రస్ 'ఈవోకా'సంస్థ నాయకుడు డిఘెనిస్ నేటిరాత్రి ప్రకటించారు.

సైప్రస్‌లో పోరాటం ఇప్పటికి 40 మాసాలుగా సాగుతున్నది. ఇటీవల హత్యాకాండ పెచ్చుపెరిగి మున్నెన్నడూ లేనంతటి రక్తపాతం సంభవించిన తరువాతి ఈ యుద్ధవిరమణ ప్రకటన జరిగినది.

బ్రిటిష్ సైన్యాలు యావచ్ఛక్తితో దౌర్జన్యదర్యలు అంతంచేసే కార్యక్రమంలో నిమగ్నం కావడానికిగాను ప్రస్తుతానికి బ్రిటిష్ సైనికుల కుటుంబాలను బ్రిటన్‌నుంచి సైప్రస్‌కు తీసుకొనిరావడంనిలుపుచేసినట్లు అధికారరీత్యా ప్రకటించారు.

'ఈవోకా' సంస్థ కార్యదర్శి కర్నల్ జార్జిగ్రివాస్. ఆయన మారుపేరు డిఘెనిస్. నేడు ఇక్కడ పంచిపెట్టిన కరపత్రాలలో డిఘెనిస్ ఇంకా ఇలా ప్రకటించారు: "మేము యుద్ధం విరమించినప్పటికీ బ్రిటిష్‌వారు తురుష్కులు మమ్మల్ని కవ్వించేచర్యలు కొనసాగించే పక్షంలో, ఆగస్టు 10 వ తేదీనుంచి తిరిగి పోరాటం ప్రారంభించేహక్కు మాకు ఉన్నది."

'ఈవోకా'సంస్థ యుద్ధం విరమించడం ఇది రెండవసారి. మొదటిపర్యాయం 1957 మార్చిలో యుద్ధం విరమించడం జరిగినది. ఆపారి ఏడాదిపాటు పోరాటం నిలుపుచేశారు.

గతవారాంతంలో పారాటెంట్ హోమండును, లెఫ్టినెంట్ కర్నల్ కౌలియన్‌ను హత్యచేసినవారిని పట్టుకొనడానికి బ్రిటిష్ సైనికులు ఈవేళ అన్వేషణ సాగించారు.

ఈవేళ దౌర్జన్యచర్యలకు గురిఅయి ఇద్దరు గ్రీకులు, ఇద్దరు తురుష్కులు మృతిచెందారు.

డిఘెనిస్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ "ఆయన సైప్రస్ విడిచిపోయి, 'ఈవోకా' సంస్థను రద్దుచేస్తే ద్వీపంలో తిరిగి శాంతి నెలకొంటుం"దని తురుష్కుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత ఏడు వారాలలో దౌర్జన్యచర్యలకు గురిఅయి 148మంది మృతి చెందారు.

అమెరికాపై వత్తిడి

(1 వ పేజీ తరువాయి)

చెప్పడంకష్టం.

ఈసెలెథిదశా మండలికి అధ్యక్షుడుగా ఉన్న ఫ్రెంచి ప్రతినిధి జార్జెస్ పికాట్ నిన్న అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధులతోనూ, సమితి కార్యదర్శితోనూ, అధికారుల సమావేశం విషయమై సమాలోచనలు జరిపారు. ఆ సమాలోచనల పర్యవసానంగా లేదిన అభిప్రాయమిది.

నిన్న మండలి అధ్యక్షునికన్నా, ముందుగానే సమితి ప్రధాన కార్యదర్శి అనేకమంది ప్రతినిధులతో అధికారుల సమావేశం గురించి చర్చించారు. న్యూయార్కులోకన్నా జెనీవాలోనే సమావేశం జరపడం బాగుంటుందని పలువురు అభిప్రాయపడినట్లు తెలిసింది. యూరోప్‌లో సమితికి ప్రధాన కార్యాలయం జెనీవాలోఉంది. ఇక్కడగాకుండా యూరోప్‌లో మరెక్కడైనా అధికారుల సమావేశం జరపాలంటే, అనేక వారాలపాటు సన్నాహాలు చేయవలసి ఉంటుంది. జెనీవాలో అయినట్లయితే, వారంరోజుల వ్యవధిలో, మండలి ప్రత్యేక సమావేశం జరుపవచ్చు.

ఈ ప్రత్యేక సమావేశానికి, మండలిలో సభ్యత్వంలేని రాజ్యాలలో వీటిని ఆహ్వానించాలి అనే విషయంకూడా నిన్నటి చర్చలలో వచ్చింది.

ఇటీవల పశ్చిమాసియా సమస్యపై మండలి చర్చలలో పాల్గొన్న దేశాలను మాత్రమే-లెబనాన్, జోర్డాన్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ లు-ఆహ్వానించాలని సర్వసామాన్యంగా అందరూ అభిప్రాయపడినట్లు తెలిసింది. అంటే సోవియట్ రష్యాకోరిక త్రోసిపుచ్చి భారతదేశాన్ని ఆహ్వానించరన్నమాట.

అయితే ఇవన్నీ తాత్కాలికమైన అభిప్రాయాలే. సోవియట్ రష్యా వైఖరి తేలితేగాని ఏదీ నిర్ధారణకాదు.

కేసరి పాఠశాల సారస్వత సంఘం

మద్రాసు, ఆగస్టు 5: కేసరి ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభ సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వెంకటరాజు అధ్యక్షతన జరిగింది. విజయవాడ కళాశాల ప్రధానాంధ్రోపన్యాసకులు విద్వాన్ నేలటూరి భక్తవత్సలం ప్రారంభోపన్యాసంలో పూర్వులచే రచితమైన గ్రంథములను ఆదర్శంగా పెట్టకోవాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. శ్రీ కె. తిరుమలాచార్యులు స్వాగతం చెప్పి ఉపన్యాసకులను పరిచయం చేశారు. వి. వేణుగోపాల్ (విద్యార్థి) వందనములర్పించారు.

లెబనాన్ నుండి అమెరికా సైన్యాలు వైదొలగాలి

నూతన అధ్యక్షుని ప్రకటన: నాసర్‌తో ఐక్ దూతసంప్రదింపులు

లండన్, ఆగస్టు 4 : లెబనాన్ నుండి విదేశ సైన్యాలు వైదొలగాలని క్రొత్త అధ్యక్షుడుగా ఎన్నికైన జనరల్ ఫువాద్ చీహాబ్ నేడు ప్రకటించారు.

అమెరికా, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ల మధ్య సంబంధాలను అభివృద్ధిచేసికోనే అవకాశాలనుగురించి శ్రీ నాసర్‌తో సంప్రదించేందుకు ఐసెన్ హోవర్ ప్రత్యేక దూత రాబర్ట్ మర్ఫీ రేపు కైరో వెడుతున్నారు.

"లెబనాన్ భూభాగంనుండి విదేశ సైన్యాల ఉపసంహరణ" తరు జాతీయ లక్ష్యాలలో ఒకటని బీరూట్ రేడియోలో మాటాడుతూ జనరల్ చీహాబ్ స్పష్టం చేశారు. జాతీయైక్యతను గురించి విజ్ఞప్తి చేస్తూ, శ్రీ చీహాబ్ పై విషయం తెలిపారు. శ్రీ చీహాబ్ అధ్యక్ష పదవికి ఎన్నికైన అనంతరం చేసిన తొలిప్రసంగం ఇదే. ఈయన నేడు ఐదు నిమిషాల సేపు మాట్లాడారు.

పోదర అరబ్ రాజ్యాలతో లెబనాన్ సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకుంటుందనీ, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలను ఏర్పాటు చేసికొంటామనీ, లెబనాన్ శాంతి, మన్నన లకు ఇని పునాదులనీ ఆయన అన్నారు.

తమను అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత తెలుపుతూ, లెబనాన్ బాగుకు త్రోవ చూపవలసిందని భగవంతుని ఆర్థిస్తున్నానన్నారు.

లెబనాన్ స్వాతంత్ర్యం పొందడానికి కారణమైన జాతీయైక్యతను గుర్తుచేస్తూ, ప్రస్తుత పరిస్థితులలో తిరిగి జాతీయైక్యతను సాధించడానికి దేశప్రజలంతా కృషిచేయాలని ఉద్బోధించారు.

"లెబనాన్ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని, జాతీయ లక్ష్యాలను సాధించడానికి జాతీయైక్యత మనకు తోలి అయుధం. లెబనాన్ భూభాగం నుండి విదేశ సైన్యాలను ఉపసంహరింపజేయడం మన జాతీయ లక్ష్యాలలో ప్రప్రథమమైనది" అన్నారాయన.

అరబ్ రిపబ్లిక్‌తో అమెరికా సంబంధాలను అభివృద్ధి చేసికొనే అవకాశాలను గురించి శ్రీ నాసర్‌తో సంప్రదించేందుకు ఐసెన్‌హోవర్ ప్రత్యేక దూతమర్ఫీ రేపు బీరూట్ నుండి కైరోకు వెడుతున్నారు. శ్రీ నాసర్‌తో అంగీకారం పడితే అవకాశాలపై అమెరికా ప్రయత్నించడం ఇదే ప్రథమం అని బీరూట్‌లోని పరిశీలకులు అన్నారు.

పశ్చిమాసియాలోని అన్ని రాజ్యాలలోను శ్రీ నాసర్‌కు ప్రబలమైన పలుకుబడి ఉన్నందున ఈ ప్రాంతానికి సంబంధించిన ఏ సమస్య పరిష్కారానికైనా శ్రీ నాసర్ అంగీకారం పొందడం తప్పనని ఇప్పటికి అమెరికా గుర్తించిందని వీరు అంటున్నారు.

పాశ్చాత్యదేశ రాజ్యాలలో ఏ వర్గంలోనూ తాము చేరకుండా తటస్థ విధానాన్ని అవలంబిస్తామని, కైరోతో పాశ్చాత్య రాజ్యాలు తమ సంబంధాలను పూర్వస్థితికి తెచ్చుకొంటే, తూర్పు రాజ్యాలపట్ల అవలంబిస్తున్న విధానాన్నే, పాశ్చాత్యదేశాలపట్ల కూడా అవలంబిస్తామనీ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ ఇదివరలోనే స్పష్టం చేశారు. తమ పట విరోధంగా ఉన్నవారిని విరోధులుగానే చూస్తామని కూడా ఆయన తెలిపారు. దిగ్బంధం చేసిన ఈజిప్టు దాలరు నిల్వలను విడుదల చేయకపోవడం, అత్యవసర ఆహారధాన్యాలు, మందులు సరఫరా చేయకపోవడం వంటి శత్రువిధానాలను ఈజిప్టుపట్ల అమెరికా విసిస్తోందని శ్రీ నాసర్ పదేపదే హెచ్చరించారు.

మర్ఫీరావడం వల్ల ఫలితం ఏమీ ఉండదనీ, ఆయన కేవలం వృథాకావడమే పనికైరో పత్రికలు వ్రాసినట్లు రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

సలాంతో మర్ఫీ సంప్రదింపులు

బీరూట్, ఆగస్టు 4: తిరుగుబాటు వాయకుడు శ్రీ సలాంను నేడు మర్ఫీ, అమెరికా రాయబారి రాబర్ట్ మాక్లీన్ టాక్ కలుసికొన్నారు. ఈ సంప్రదింపులు బీరూట్ లోని సలాం గృహంలో జరిగాయి. ఈ గృహం ఈ మధ్య సంఘర్షణలో చాలవరకు పాడైంది.

ఈ సంప్రదింపుల అనంతరం ఎవ్వరూ ఏమీ ప్రకటన చేయలేదు. ఈ చర్చలలో ప్రధాన తిరుగుబాటు నాయకులు ముగ్గురూ పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సోల్ ప్రభుత్వం రాజీనామా

రెండు రోజులలో ప్రధాని సోల్ మంత్రివర్గం రాజీనామా ఇస్తుందని నేటి మంత్రివర్గ సమావేశం అనంతరం తెలిసింది. విద్య, న్యాయ, వ్యవసాయ శాఖ మంత్రులు ముగురూ నేడు తమ రాజీనామా పత్రాలను టేబులలో పెట్టకువచ్చినట్లు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. విడిగా రాజీనామాలు ఇవ్వడంకన్నా, అందరూ కలిసే రాజీనామా ఇవ్వవచ్చునని ప్రధాని సోల్ సూచించగా, వీరు తమ రాజీనామాలను అందజేసారు: సోల్ మంత్రివర్గంలో ముగ్గురు ఇదివరలోనే రాజీనామా ఇచ్చారు.

మాక్మిలన్‌తో మర్ఫీ మంతనాలు

లండన్, ఆగస్టు 4: బ్రిటిషుప్రధాని మాక్మిలన్‌తోను, విదేశాంగమంత్రి లాయిడ్‌తోను ఐసెన్‌హోవర్ ప్రత్యేక దూత మర్ఫీ సంప్రదిస్తారని విశ్వసనీయంగా తెలుస్తోంది. బీరూట్ నుండి వాషింగ్టన్‌కు తిరిగి వెళ్ళేసమయంలో మర్ఫీ ఇక్కడకు వస్తారు.

ఇరాక్ క్రొత్తప్రభుత్వ విధానాన్ని పశ్చిమాసియా పరిస్థితిని గురించి ఈయన బ్రిటన్ రాయబారులతో సంప్రదిస్తారని తెలుస్తోంది. ఈ పరిస్థితులన్నిటినీ స్వయంగా పరిశీలించిన పాశ్చాత్య ప్రతినిధులలో మర్ఫీయే మొదటివాడు కావడంవల్ల ఈయన భావాలపై అమెరికా, బ్రిటన్ విధానాలు ఆధారపడి ఉంటాయని భావిస్తున్నారు.

అధికారుల సమావేశం ఏర్పాటులో అవలంబించదలచిన విధానాన్నికూడా అమెరికా, బ్రిటన్‌లు మర్ఫీ నివేదిక అనంతరమే నిర్ణయించు కొంటాయని అనుకొంటున్నారు.

బ్రెజిల్‌లో డల్లెస్‌కు వ్యతిరేక ప్రదర్శన

రియో డిజనిరో (బ్రెజిల్), ఆగస్టు 5: అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నిన్న వాషిం

ధర్మవరం తాలూకాలో కరువు పనులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

ధర్మవరం, ఆగస్టు 4: తాలూకాలో ఇంతవరకు వర్షాలు బొత్తిగా లేనందున ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ ప్రభుత్వం వెంటనే క్షామనివారణ పనులు ప్రారంభింపజేయాలనీ పనులు మీతకు చాలా ఇబ్బందిగా ఉండుటచే రుణాలాలుపెట్టి పనుల్గానం సరఫరా చేయించాలనీ తాలూకా కాంగ్రెసు సంఘం ఇటీవల ఇక్కడ సమావేశపై విజ్ఞప్తి చేసింది.

ఈ పట్టణములో సుశూచివ్యాధి విపరీతముగా వ్యాపించినందున చాలామంది మరణించారనీ పంచాయితీ అధికారులు. జిలా ఆరోగ్యశాఖాధికారులు, వెంటనే వ్యాధినిరోధక చర్యలు పెద్ద ఎత్తున తీసుకోవాలనీ సమావేశం కోరింది.

ఇక్కడ బాలికల మాధ్యమిక పాఠశాలను నెలకొల్పేందుకు వీలుగా ప్రాథమిక పాఠశాలలోను, ఉన్నత పాఠశాలలోను కలిపి సుమారు 1000 మంది బాలికలు ఉన్నారనీ, ఈ పాఠశాలను ఏర్పాటుచేసినట్లయితే పిరికి చేతిపనులు, వంగిన శేవ్టానికి అవకాశం ఉంటుందనీ అధికారులు సత్వరమే ఇందుకు తగు చర్యలు తీసుకోవాలనీ ఏకగ్రీవముగా కోరుతూ తీర్మానించడమైనది.

చెన్నపురి ఆంధ్ర ముదిరాజసంఘం

మద్రాస్, ఆగస్టు 4: ఈ నెల 2వ తేదీన శ్రీ కొండిబత్తిని వెంకటేశ్వరు ముదిరాజు అధ్యక్షతను జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు నూతన కార్యవర్గంగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ చెరుకూరి వెంకయ్య ముదిరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ బోయ రాజు సర్వేశు ముదిరాజు, కార్యదర్శి: మామిడి అంజయ్య ముదిరాజు, సహాయ కార్యదర్శి: బి. రత్తయ్య ముదిరాజు, కోశాధికారి: యం. వెంకటసుబ్బయ్య ముదిరాజు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కె. రాఘవయ్య, కె. రాములు, జి. తిరుపతి జి. సోమయ్య. యం. బోయరాజు, డి. వెంకయ్య.

ముదిరాజ కులమువారికిమాత్రమే బంజరు భూములను పంచిపెట్టాలని కోరుతూ, పొదలకూరు మేయరుగా ఎన్నికైన శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజును అభినందిస్తూ తీర్మానాలు చేశారు. వెనుకబడినతరగతుల పట్టీలో ముత్రాది అనే పదమును 'ముదిరాజు' అని మార్చాలని కోరారు.

గౌరిదేవిపేటలో మాధ్యమిక పాఠశాల

గ్రామస్థుల విజ్ఞప్తి

గౌరిదేవిపేట, ఆగస్టు 3: ఈ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మాధ్యమిక పాఠశాలగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించి చాలా కాలమైనా ఇంతవరకు ఆపని జరగకపోవుటకు గ్రామస్థులు ఇటీవల శ్రీ సీ. సీతారామస్వామి అధ్యక్షతను సమావేశమై ఆందోళన వెల్లడించారు.

ఈ పరిసర గ్రామాలలో 20 ప్రాథమిక పాఠశాలలున్నాయనీ అందువల్ల ఇక్కడ మాధ్యమిక పాఠశాలను ఏర్పాటు చేయటం ఎంతైనా అవసరమనీ లోగడ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి అనుగుణంగా పాఠశాలకు షెడ్ నిర్మించి ఇవ్వటానికి గ్రామస్థులు అంగీకరించారనీ సమావేశంలో వక్తలు వివరించారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధనపట్ల శ్రద్ధ చూపటంలేదనీ, పైపెచ్చు విద్యార్థులను అవసరంగా దండిస్తున్నారనీ వీరు అన్నారు. ఈ పరిస్థితులను అధికారులు చురిదిద్దకపోతే ఆగస్టు 16వ తేదీనుంచి మూడురోజులపాటు పిల్లలను బడికి పంపరాదని పథకులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

వ్యాయామ విద్యా పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఆగస్టు 4: ఏప్రిల్ 1958 లో ప్రభుత్వం నిర్వహించిన 'టీచర్స్ ట్రైనింగ్ పరీక్షలు-వ్యాయామ విద్య' ఫలితాలు.

హైయర్ గ్రేడ్ లో ప్రథమశ్రేణిలో ఎవ్వరూ నెగలేదు.

ద్వితీయ శ్రేణి: 1 3 4 8 నుంచి 12 15 17 నుంచి 21.

తృతీయ శ్రేణి: 2 5 6 7 13 14 16 72 నుంచి 74 76 77.

లోయర్ గ్రేడ్ లో-ప్రథమ శ్రేణిలో ఎవ్వరూ నెగలేదు.

ద్వితీయ శ్రేణి: 22 23 25 29 31 34 40 47 51 54 55 68 69 95 102 106 107 127 131 136.

తృతీయ శ్రేణి: 24 26 నుంచి 28 30 32 33 35 36 38 39 42 నుంచి 46 48 నుంచి 50 52 58 56 నుంచి 60 62 నుంచి 67 70 71 78 80 82 83 85 నుంచి 89 92 94 96 నుంచి 98 100 103 104 109 116 117 120 నుంచి 122 124 నుంచి 126 128 130 132 నుంచి 135

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 5 & 7 Thambu Chetty Street.

మండల సంఘాల కర్తవ్యం

తెనాలి తాలూకా కాంగ్రెసు వివరణ

తెనాలి, ఆగస్టు 2: తాలూకా కాంగ్రెసు సభ్యత్వ సమావేశము నిన్న శ్రీ వి. బసివిరెడ్డి అధ్యక్షతను జరిగినది. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాచపాటి ఆంజనేయులు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాన్ని వివరించారు.

మండల కాంగ్రెసు సంఘాలు వెంటనే తమ ప్రాంతాలలో కార్యాలయాలు తెరిచి, చిరునామాలను తాలూకా కాంగ్రెసు కార్యాలయానికి తెల్పాలని, ఈ సంఘాలు ఆ ప్రాంతాలలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుటకు నిరంతర కృషి చేస్తూ తాలూకా జిల్లా సంఘములతో నిత్య సంబంధములు కలుగజేసుకోవలసి వచ్చినదిగా కోరింది. సమావేశానికి వివిధ గ్రామాలనుండి పలువురు కార్యకర్తలు హాజరయ్యారు. స్వ. వి.

గుంటూరు పురపాలక సంఘం విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 2; గుంటూరు, విజయవాడ, తెనాలి పట్టణాల అభివృద్ధికి సమగ్రమైన పథకం తయారు చేయించ వలసిందని ఈ పురపాలక సంఘం ఇటీవల సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

బస్సుస్టాండు కట్టటానికి ప్రభుత్వాన్ని కోరిన స్థలానికి బదులుగా, పురపాలక సంఘానికి చెందిన స్థలాన్ని ఇవ్వాలని సమావేశం తీర్మానించింది. రైల్వే వంతెనలు వెడల్పు చేయటానికి అయ్యే సవరణ అందజా ఖర్చులో, సగం రైల్వేశాఖ భరిస్తుందని అధికారులు బ్రాసిన ఉత్తరాన్ని సమోదు చేసుకోవడమైంది. రైల్వే పట్టీ వేసుకు పోవు రోడ్డును "ప్రకాశం రోడ్డు" అని పిలవాలని సమావేశం నిర్ణయించింది.

గుంటూరుకు అమెరికన్ విద్యార్థుల రాక

గుంటూరు, ఆగస్టు 2: దక్షిణ భారత ప్రాంతంలో పర్యటిస్తున్న కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ విద్యార్థివర్గం గత నెల 30 తేదీన ఇక్కడకు వచ్చారు. వారికి పౌరసంఘాల రోటరీక్లబ్బు అధ్యర్యాన ఘనమైన స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ మెఱుగుపల్లి హనుమంతరావు ఈ వారంలో జన్మదినోత్సవం జరుపుకుంటున్న రోటరీ సభ్యులకు "టోస్టు" ప్రతిపాదించారు. రోటరీ అంతర్జాతీయ ఉపసంఘ అధ్యక్షుడు డా॥ పత్రి హరివిఠల్ రావు యీ పట్టణంలో రోటరీక్లబ్ చేస్తున్న కృషిని వివరించి, భారతదేశంలో వచ్చే రెండు సంవత్సరముల కొకరైనా రోటరీ కజ్ సహాయంతో ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లుతున్నారని చెప్పారు.

విద్యార్థులు తమ ప్రసంగంలో అమెరికా ప్రజలకు భారత ప్రజలకు ఎంతో సామ్యం కనుపిస్తున్నదన్నారు. దానికి కారణము ఇరుదేశ ప్రజలు స్వాతంత్ర్య ప్రియులు, ప్రజాస్వామ్య వాదులు, వ్యక్తి స్వాతంత్ర్యం, వ్యక్తి గౌరవాలను పాటించేవారు కావటమేనని అన్నారు. (స్వ. వి.)

నంబూరులో రోడ్డు పనులకు రు 25 వేలు

మంగళగిరి, జులై 31: నంబూరు గ్రామ పంచాయతీ శ్రీ తిరుపతయ్య గూర సాంబిరెడ్డి అధ్యక్షతన సమావేశమై గ్రామంలో రోడ్డుపనుల ప్రారంభం నిమిత్తం రు 25 వేలు మంజూరు చేశారు. హరిజనులకు బావి తీయించేందుకు సొమ్ము మంజూరుచేశారు. గ్రామంలోని పంచాయతీవారి ప్రమాణి కేంద్రాభివృద్ధికి గాను ప్రభుత్వం గ్రాంటు యివ్వవలసినదిగా కోరారు.

మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం

యలమంచిలి, ఆగస్టు 1: పాయకరావుపేటలో నిన్న బోర్డు మాధ్యమిక పాఠశాల నెలకొల్పారు. ప్రారంభోత్సవం శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు జరిపారు. శ్రీ రాజా పత్సవాయి వెంకటకృష్ణం రాజు బహదూర్ అధ్యక్షత వహించారు. తుని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీ పడ్డం సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ప్రస్తుతం పాఠశాలకు కొత్తపేరీలో పేటారు. పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ దాసరి బుల్లి వెంకటరాజు, పాఠశాలభవన నిర్మాణానికి తీవ్రకృషి చేస్తున్నారు. శ్రీ అప్పలి సూర్యనారాయణ మూర్తి ఉన్నతోపాధ్యాయుడుగా నియమితులయినారు.

బార్ కౌన్సిల్ పరీక్షలు

హైదరాబాదు, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలు వచ్చే నెలలో ఇక్కడ జరుగుతాయి. దరఖాస్తు ఫారాలు రు 25 చొప్పున (స్టేట్ బ్యాంకులో కట్టాలి) సలహాతో సహా సెప్టెంబరు 15 లోగా బార్ కౌన్సిల్ కార్యాలయానికి చేరాలని, 26 తేదీలోగా అయితే మరో రు 5 అదనంగా చెల్లించాలని, కార్యదర్శి శ్రీ పి. వి. రమణారావు తెలియజేశారు.

విద్యార్థుల సామర్థ్యం తగ్గుతోంది

శ్రీ గోవిందరాజులు నాయుడు విచారం

గుంటూరు, ఆగస్టు 2: విద్యార్థుల శక్తి సామర్థ్యాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయనీ, ఇలాంటి పరిస్థితి తెనాలికి ప్రమాదకరమనీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు నాయుడు గత సెల 30 వ తేదీన వైద్యవిద్యార్థుల, అధ్యాపకుల అధ్యాపకుల సభలో ప్రసంగిస్తూ అన్నారు.

వైద్యకళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ జగన్నాథరెడ్డి శ్రీ గోవిందరాజు నాయుడుకు, పార్లమెంటుసభ్యుడు కర్నల్ రాజుకు స్వాగతం చెప్పారు.

శ్రీ గోవిందరాజులు నాయుడు తమ ప్రసంగంలో స్వతంత్ర భారతదేశంలో ఎన్నో అవకాశాలు నూతనంగా లభించాయనీ, కాని మనం సాధించుకున్నది మాత్రం మనకు లభించిన అవకాశాలతో పోల్చుకుంటే చాలా తక్కువగా ఉన్నదనీ చెప్పారు. ప్రజా సామ్యంలో ప్రతివ్యక్తి ప్రతి పదవికి ఆశించటం మంచిదే కాని ఆ పదవికి తగిన అర్హతలు సంపాదించుకోవాలి అని ఎవ్వరు ఆలోచపడకపోవటం కోదనీయమన్నారు. స్వతంత్రము వచ్చినతరువాత ప్రతివ్యక్తి విషయం ప్రతిపంథ విషయం ఇతరులు విమర్శించే దృష్టితో చూడటం కంటె మంచిది అయినా ఎప్పుడూ విమర్శతో నే ప్రారంభించుకోవటం మాత్రం తగని పని అన్నారు.

కొద్దికాలం క్రిందట తాము అమెరికా దేశము వెళ్ళినప్పుడు అక్కడి విశ్వవిద్యాలయాల పరిస్థితిమాత్రం తమకెంతో ఆనందం కలిగిందన్నారు. అక్కడ అర్హతలేనివాడు కాక్తి సామర్థ్యాలులేనివాడు, చదువుకోవాలని ఆసక్తిలేనివాడు పెద్దదరువుతో రానే రాడన్నారు. ఆదేశంలో బాలబాలికలు తమ స్వంత ఖర్చుల కోసం సంపాదించుకోవటకు ప్రోత్సాహం ఉంటుందనీ, అదిగాక చాలామంది విద్యార్థులు తమ చదువులకోసం తిల్లితంత్రులు మీద ఆధారపడటం చిన్నతనంగా ఎంచుకుంటారనీ, ఈ విధానంవల్ల విద్యాభివృద్ధి విషయంలో కాని కుటుంబ సంబంధాలలోగాని ఎంతో అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందనీ చెప్పారు.

కర్నల్ రాజు ప్రసంగిస్తూ భవిష్యత్తు తమకు ఆశాజనకంగా కనపడటం లేదన్నారు. అటంబాంబు హైడ్రోజన్ బాంబు ప్రయోగంవల్ల ప్రపంచమే జాతినమయ్యే పరిస్థితి కనపడుతుంటే, అభివృద్ధికోసంజరుగుతున్న కృషీఅంతా వృథా అవుతుందేమోనని భయంగా ఉన్నదన్నారు. మానవుడు పుట్టినప్పటి నుండే మరణించేవరకు వైద్యుల్ని సంఖ్య ఎక్కువైనా వైద్యకళాశాలల సంఖ్య ఎక్కువైనా దేశంలో ఆరోగ్యం పెరిగిపోతున్నదనీ, ఈ సమస్యకు పరిష్కారమాంకనపడటంలేదనీఅన్నారు.

డా॥ పి. నారాయణరావుగారు వందనములు సమర్పించారు. (స్వ. వి.)

ఉద్యోగులు ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 4: ప్రస్తుతం రిసెప్షనిస్టుగా ఉపకార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ జి. సత్యనారాయణ పని అప్పగించి, తాత్కాలికంగా రిజిస్ట్రేషను, స్టాంపులు ఇన్స్పెక్టరు జనరలుగా పనిచేస్తారు. పని పుచ్చుకున్న దగ్గరనుంచి ఈ ఉద్యోగం అమలులోకి వస్తుంది.

గుడివాడలో సబ్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీ అపల్ హుస్సేన్ ఘజాలీ కృష్ణా జిల్లా సబ్జడ్జిగాను, విశాఖపట్టం సబ్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీ మహమ్మద్ ఖాలీద్ ను విశాఖపట్టం జిల్లా సహాయ సెషన్స్ జడ్జిగాను నియమించారు.

శ్రీ పి. జి. ఇబ్రాహీమ్ ను కర్నూలు జిల్లాలో సెకండుకోర్టు మేజస్ట్రేటుగా నియమించారు.

తెనాలిలో డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటుగా పనిచేస్తున్న శ్రీ కె. కుమారస్వామివారాయుడును 14-7-1958 మధ్యాహ్నంనుంచి 3 నెలలు సెలవు మంజూరైంది.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. డి. భూపాలన్ ను సెలవులోంచి పిలిపించి, హైదరాబాదు బాల నేరస్థులశాఖలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు.

పూర్వం గన్నవరం లోకల్ ఫండు ఆస్పత్రిలో అసిస్టెంటు సర్జనుగా పని చేసిన డా॥ వి. సుందరరావును చీపురుపల్లి లోకల్ ఫండు ఆస్పత్రిలో అసిస్టెంటు సర్జనుగా వేశారు. చీపురుపల్లిలో ప్రస్తుతం ఆ ఉద్యోగంలోఉన్న డా॥ బి. ప్రభాకరరావును భీమునిపట్టం బదిలీ చేశారు. డా॥ సుందరరావుకు పని అప్పగించి డా॥ ప్రభాకరరావు భీమునిపట్టం గవర్నమెంటు ఆస్పత్రిలో చేరుతారు.

ప్రస్తుతం ఖమ్మంజిల్లా కలెక్టరు, జిల్లా మేజస్ట్రేటుగా పనిచేస్తున్న శ్రీ జి. ఏ. ధర్మరాజు, పని అప్పగించిన అనంతరం, శ్రీ జి. సత్యనారాయణ స్థానంలో రిసెప్షనిస్టుగా ఉపకార్యదర్శిగా పనిచేస్తారు.

సికాదారుల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎన్. దుర్గానీని అనంతపురం ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపాలుగా నియమించిన కారణంగా, ఆ చీఫ్ ఇంజనీర్ ఉద్యోగం ఖాళీఅయింది. ఇప్పుడు ఆ ఉద్యోగాన్ని భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీ బాలప్రసాద్ అదనంగా వహిస్తారు.

గుంటూరు

రోటరీ గవర్నరు శ్రీ హంసరాజు, రాత్రి ఎనుపథి ఉపాధ్యక్షుడు శ్రీ జి. సుబ్బరాజును గౌరవించే నిమిత్తం ఇటీవల పట్టణ వాణిజ్యసంఘం ఆధ్వర్యాన తేనీటివిందు జరిగింది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు నాయుడు, పార్లమెంటు సభ్యుడు కర్నల్ రాజు, పలువురు ప్రముఖులు పాల్గొనియున్నారు. వాణిజ్యసంఘం అధ్యక్షుడు శ్రీ మద్దినుదరిశంగారు స్వాగతం చెప్పారు. వైద్య కళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ జగన్నాథరెడ్డిగారు అతిథులను పరిచయముచేస్తూ, వారి గుణగణాలను సంఘసేవను ప్రశంసించారు. శ్రీ సుబ్బరాజుగారు తమకు చేసిన గౌరవమునకు కృతజ్ఞత తెలుపుతూ తమనుగురించి పలికిన ప్రశంసావాక్యములను అర్థతను సంపాదించేందుకు ప్రయత్నించగలమన్నారు. శ్రీ ప్రేమీ తమ ప్రసంగంలో దేశాభివృద్ధికి, ప్రణాళిక నిర్వహణకు ప్రధాన కారకులు, వ్యాపారులు, వ్యాపారసంస్థలేనని అన్నారు. ఈవిషయాన్ని ప్రజలు ప్రభుత్వం సరిగ్గా గుర్తించకపోవటం కోచనీయమన్నారు. శ్రీ కె. రామకృష్ణమూర్తిగారు వందనములు సమర్పించారు.

కర్నూలు

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో ఇటీవల శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి అధ్యక్షతను మహిళాకాంగ్రెసు ప్రత్యేక సమావేశం జరిగింది. మహిళా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి యం. శేషమ్మ, జిల్లాకాంగ్రెసు కార్యదర్శులు శ్రీయుతులు యం. పి. రామయ్య, వై. మహానందిరెడ్డి, యువజన కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు గోపిరెడ్డి రంగారెడ్డి, పుల్లారెడ్డి, పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కాసుల చిన్నతిమ్మయ్య, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెంకటరామిరెడ్డి హాజరయారు. శ్రీమతి శేషమ్మ హైదరాబాదులో జరిగిన మహిళా శిక్షణ తరగతులలో తాము తెలుసుకున్న విషయాలను అక్కడి కార్యక్రమాలను వివరించి, జిల్లాలో మహిళా కాంగ్రెసు కార్యకర్తలను సమీకరించుటకు త్వరలో నే పలుప్రాంతాలలో పర్యటించుటకు నిశ్చయించుకున్నామని తెల్పారు. సభా ప్రారంభములో మహిళాకాంగ్రెసువారు, శ్రీమద్దూరి సుబ్బారెడ్డి రాష్ట్ర ఎగువశాసనసభకు సభ్యుడుగా ఎన్నికైనందుకు వారిని అభినందించారు.

జగన్నాథపురం

వెంటపాడు జాతీయ విస్తరణ సేవా కేంద్రం ఆధ్వర్యాన ఈ గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరిగింది. అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ టి. ప్రహ్లాదరావు అధ్యక్షతను సభజరిగింది. హరిజనాభ్యుదయం, అక్షరాస్యత నివారణ గురించి పలువురు ప్రసంగించారు. (స్వ. వి.)

రాష్ట్ర వార్తలు

ఆకివీడు

ఆకివీడుకు 8 మైల దూరంలోని పాండ్రమక్కు గ్రామంలో హరిజన దినోత్సవం జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దాట్ల సత్యనారాయణరాజు అధ్యక్షతన సభజరిగింది. అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ సింహాచలం, పాంపుక విద్యా ప్రచారకుడు శ్రీ ఏ. శ్రీ శ్వర రావు, శ్రీమతి టి. శేషమ్మ ప్రసంగించారు. పోటీలలో గెలుపొందిన బాల బాలికలకూ, ఇంట్లు శుభ్రంగా ఉంచుకొన్న హరిజనులకూ బహుమతులను పంచిపెట్టారు. సహపంక్తి భోజనం తరువాత శ్రీ లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

రాజంపేట

చిన్నచౌకడి కాలువ పథకాలలో నీ శ్రీ సీతారాముల దేవస్థానం ధర్మకర్తలుగా శ్రీయుతులు ఆకులమల్లయ్యశెట్టి, రామాయణం రాఘవులు, రాయారపు మునెయ్య చంద్రగారి చిన్నయ్య, యజ్ఞం రంగయ్యలను దేవాదాయశాఖ అసిస్టంటు కమిషనరు నియమించారు.

యనమలకుదురు

గతవారం యనమలకుదురు గ్రామంలో (బెజవాడదగ్గర) పాకలు శ్రీమదావంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాలకు సినిమానటుడు శ్రీ యన్. టి. రామారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాల నిర్మాణపు ఖర్చులో సగం ప్రభుత్వం ఇచ్చింది. ప్రారంభోత్సవానికి ప్రాంతీయ అభివృద్ధి శాఖాధికారి శ్రీ కృష్ణ అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు జి. యస్. రాజు, చెన్నుపాటి రామకోటయ్య, మరుపిళ్ళ చిట్టి, కె. శ్రీరామమూర్తి మాట్లాడారు.

హిందూపురం

బెంగళూరులో జరిగిన దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యవర్గ సమితి సమావేశములో పాల్గొని తిరిగివస్తున్న ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ ఇటీవల ఇక్కడకు వచ్చారు. వారి వెంట దక్షిణాంధ్ర మండలం హిందీఅధ్యాపకులు శ్రీ అప్పన్న శాస్త్రిగారు కూడా ఉన్నారు. పట్టణ హిందీ ప్రేమిమండలి యాజమాన్యమున పురపాలకోన్నత పాఠశాలలో శ్రీ కె. బి. కృష్ణమూర్తి అధ్యక్షతన హిందీ అభిమానుల సమావేశం జరిగింది. శ్రీ ఆంజనేయశర్మ హిందీ ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ అప్పన్న శాస్త్రి హిందీ ప్రేమీ మండలుల బాధ్యతలను తెల్పారు. మండలి కార్యదర్శిగారి అభినందనములతో సభ సమాప్తమైంది.

గూడూరు

(బందరు తాలూకా)

గ్రామంలో హరిజన దినోత్సవం జులై 30 న జరిగింది. పాయంకోలంజరిగిన బహిరంగసభకు జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయ అధ్యక్షతవహించారు. అస్పృశ్యత తొలగించవలసిన ఆవశ్యకతను వారు వివరించారు. హరిజనులు ఆరికంగాను, పాంపుకంగానుఅభివృద్ధికి కావలసినదుపయోగించారు. శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య హరిజనాభ్యున్నతికి అనువరించవలసిన సలహాలనిచ్చారు. మిక్కిలి పరిశుభ్రముగానుంచిన బాలురు హరిజనుల ఇళ్లకు, ఆటల పోటీలలో గెలుపొందిన హరిజనశాలబాలికలకు మేజరు శ్రీ హారికా బహుమతులు పంచారు. సమస్త అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. శ్రీ తుమని వీరరాఘవరావు వందనసమర్పణ చేశారు.

బాపట్ల

బాపూడిలో పోలీసు శాఖాను తీసివేసి ముప్పల్లెలో ఏర్పాటుచేశారు. డి. యస్. పి. శ్రీ టి. వి. రాజేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

* * * *

అమలాపురం జాస్తవ్యుడు కె. కొండారావు సైకిలుపై ప్రదర్శనలుచేశాడు. సైకిలుతొక్కుతూ రెండుచేతులతో ఇద్దరుపిల్లలను ఎత్తిపట్టుకోవడం వంటివి చేశాడు. పురజనులు సత్కారంచేశారు.

భోగాపురం

హరిజన సంక్షేమ దినోత్సవం జులై 30 న జరిగింది. శ్రీ అల్లుమలు వారాయణ చక్రపాణి అధ్యక్షతన వహించారు. ప్రసంగపాఠం అస్పృశ్యతా నివారణ ఆవశ్యకత వివరించారు. చెరుకువాడ నరసింహం పంతులు ప్రసంగిస్తూ మహాత్ముడాశించిన సామాజిక వ్యవస్థ స్వరూపం తెలిపారు. శ్రీ మల్లి ఫణిశాస్త్రి ఉపన్యసిస్తూ సవర్ణులు హరిజనుల స్థితిగతులపట్ల శ్రద్ధవహించాలన్నారు. శ్రీ కె. రాజలింగేశ్వరావు, శ్రీ పాల్కన్ మాట్లాడారు.

ఎరుకోపాడు

హరిజన దినోత్సవ సందర్భంలో జులై 30 న హరిజనులకు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రవేశం లభించింది. శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు కళాధర వెంకయ్య, కె. కృష్ణమూర్తి, హరిజనులు విద్యాభ్యాసం చేయాల్సిన అవసరం తెలిపారు. విద్యార్థులకు పలకలు, బలపాలు పంచిపెట్టారు.

కొయిలకుంట్ల

[illegible] జరిగిన [illegible] విజ్ఞానమిత్ర [illegible] శ్రీ [illegible] యస్. [illegible] విద్యార్థులు [illegible] ఏర్పాటు చేశారు. తిక్క [illegible] లనుగురించి వారి [illegible] గురించి శ్రీ పి. రామారావు [illegible] విద్యార్థులు పి. [illegible] లు, పి. సత్యనారాయణ, పి. రామారావు శ్రీయుతులు ఏ. కోటేశ్వరరావు, జి. పి. కృష్ణమూర్తి, యస్. జాన్సుబాబు, ప్రసంగించారు. అధ్యాపకులు తిక్క మహాదేవుని జీవితం వివరించారు. శ్రీ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

అనకాపల్లి

అనకాపల్లి పట్టణాయిక్ బుఆధ్యక్షవర్గం జూలై నెలలో విశాఖజిల్లాలో కణితి, కొండాయపాలెం, గాజులరేగ గంట్యాడ, కసింకోట, గణపర్తి, కోడూరు వాడలం గ్రామాలలో శ్రీ పట్నాయిక్ రచన "పల్లెసీమ" బుర్రకథను ప్రదర్శించి పంచవర్షప్రణాళికా కార్యక్రమాన్ని విపులంగా ప్రచారంచేశారు.

రేపల్లె

ఎనుపథి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జి. సుబ్బరాజు గౌరవార్థం శ్రీ తిడవర్తి రామమోహనరావు తమ ధర్మశాలలో సత్కారసభ చేశారు. శ్రీ వేదాంతం లక్ష్మీపతి సన్మాన సభకు అధ్యక్షతవహించారు. రేపల్లె పట్టణ మందుల వర్తకుల సంఘ వారు శ్రీ సుబ్బరాజుకు సన్మానపత్రం సమర్పించారు. శ్రీయుతులు పోలవరపు రామబ్రహ్మం, ఉన్నవ చింపయ్య, పి. వెంకటకృష్ణం, వాడ్రేళ్ళ కృష్ణారావు, పేలమూరి రామకృష్ణారావు, వి. యస్. జె. వాసుదేవరావు, శ్రీ రాజాను అభివందనం ఉపన్యసించారు. శ్రీ సుబ్బరాజు ఉచితరీతి సమాధానమిచ్చారు. శ్రీ రామమోహనరావు వందనసమర్పణ చేశారు.

కవుతరం

శ్రీ కౌసూరి వామదేవయ్య బోరు హయ్యర్ సెకండరీ పాఠశాల సాహితీ సమితికి ప్రధానోపాధ్యాయులు శ్రీ రాయపాటి సుబ్బారావు అధ్యక్షతన శ్రీ పువ్వాడ శేషగిరిరావు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ శేషగిరిరావు కవితాగానం చేశారు. సాహితీ సమితి ప్రధానోద్దేశ్యాలు తెలుపుతూ విద్యార్థులు ప్రబంధాలను పఠించి తద్వారా జ్ఞానపళ్ళకవిని అభివృద్ధిచేసుకోవాలని వుద్బోధించారు. శ్రీ టి. పి. వై. సంపత్ కుమారాచార్యులు తాముచదివిన పద్యాలనుపాడారు. బాలికలు లేజీమ్స్ డ్రిల్లు ప్రదర్శన చేశారు. పాఠశాల ప్రధానాంధ్రోపాధ్యాయులు శ్రీ చేరిశెట్టి సత్యనారాయణ వందనములర్పించారు.



డిస్ట్రిబ్యూటర్లు - ఆంధ్ర: నవయుగ ఫిలింస్, సీడెడ్: వసంతా & మహాత్మా పిక్చర్స్. నైజాం: శ్రీ నేషనల్ ఆర్టుపిక్చర్స్. మైసూర్: రాజశ్రీ పిక్చర్స్.